జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | గురువారం 29 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 5 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి



2

- అజిత్ పవార్ సహా ఐదుగురు మృతి... పలువురు సంతాపం
- సీఎం ఫడ్నవీస్‌కు ప్రధాని మోదీ, అమిత్ షా ఫోన్
- ప్రమాదంలో అజిత్ పవార్ సహా ఐదుగురు మృతి చెందినట్లు డీజీసీఏ ధ్రువీకరణ
- ల్యాండింగ్ సమయంలో అదుపుతప్పి కూలిపోయిన విమానం
- సీఎం ఫడ్నవీస్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్న ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా
- స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా జరిగిన దుర్ఘటన


## భారత్-యూరోపియన్ యూనియన్ వాణిజ్య ఒప్పందం



- అమెరికా వాణిజ్య ప్రతినిధి కీలక వ్యాఖ్యలు
- ఈ ఒప్పందానికి సంబంధించిన వివరాలను పరిశీలించానన్న అమెరికా వాణిజ్య ప్రతినిధి
- దీని వల్ల భారత్‌కే ఎక్కువ ప్రయోజనం ఉంటుందన్న జెమిసన్ గ్రీర్
- ఈ ఒప్పందం ద్వారా భారత్‌దే పైచేయి అవుతుందని వ్యాఖ్య

# సోలార్ కోసం తాడిపత్రిలో 2,648 ఎకరాలు

- ఎకరాకు రూ. 25 వేల నుంచి 31,500 వరకు లీజు
- కేబినెట్ సమావేశంలో నిర్ణయం
- సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం మార్కెట్ విలువపై 10 శాతం చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది.
- 33 ఎకరాల భూమిని వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ నుండి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, పలమనేరుకు బదిలీ చేయడానికి అనుమతి




**అమరావతి**

సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు కోసం తాడిపత్రి మండలం తలారి చెరువు, ఆలూరు గ్రామాల్లో 2,648 ఎకరాల ప్రభుత్వ భూమిను లీజు ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయిస్తూ ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం మార్కెట్ విలువపై 10 శాతం చెల్లింపుపై ఈ భూమిని కేటాయించడం జరుగుతుంది. తలారిచెరువు గ్రామంలో ఎకరాకు ఏడాదికి రూ.31,500, అలూరు గ్రామంలో ఎకరాకు సంవత్సరానికి రూ.25,000 చొప్పున లీజు రేటు నిర్ణయించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు - మిగతా3లో



## బస్సులన్నీ మేడారం వైపే!

- నగర ప్రయాణికులకు తప్పనితిప్పలు
- నగర ప్రయాణికులపై మేడారం జాతర ఎఫెక్ట్
- అధికశాతం బస్సులు మేడారంలో సేవలు
- ఉన్న పరిమిత బస్సులు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులకు తప్పని తిప్పలు



## అభివృద్ధి చెందిన భారతే లక్ష్యం

- బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- వికసిత్ భారత్‌కు 2026 పునాది సంవత్సరం: రాష్ట్రపతి ముర్ము
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల

## మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ ఇది యువత ఆశలకు గేమ్ ఛేంజర్

- ఎన్‌సీసీ ర్యాలీలో ప్రధాని మోదీ
- ఢిల్లీ వేదికగా ప్రధాని కీలక ప్రసంగం
- ఐరోపా దేశాలతో ఒప్పందం నవశకానికి నాంది
- స్టార్టప్‌లకు, సినిమాలకు, ఐటీకి మహర్దశ
- 99 శాతం ఎగుమతులపై పన్నులు జీరో



ఏపీలో పింఛనుదారులకు గుడ్ న్యూస్..

# ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీ

- ఫిబ్రవరి నెల పింఛన్లు ఒక రోజు ముందుగానే పంపిణీ
- ఈ నెల 31వ తేదీనే లబ్ధిదారులకు నగదు అందజేత
- ఫిబ్రవరి 1న బడ్జెట్, ఆదివారం కావడంతో ప్రభుత్వ నిర్ణయం
- ఈ నెల 30నే సచివాలయాలకు నగదు విడుదల చేయనున్న అధికారులు



ఏపీలోని పింఛనుదారులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతినెలా అందించే పింఛన్లను ఈసారి ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన పింఛను డబ్బులను ఈ నెల 31వ తేదీనే లబ్ధిదారులకు అందజేయనుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అవసరమైన నగదును ఈ నెల 30 నాటికే సచివాలయాలకు పంపించేందుకు చర్యలు - మిగతా3లో




## రూ.87 కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ డేటా చోరీ

- మాజీ టెకీపై కేసు
- సాఫ్ట్‌వేర్‌తో పాటు సోర్స్ కోడ్‌ను వ్యక్తిగత ఇమెయిల్ ఖాతా నుంచి బయటకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఆ సంస్థ ఆరోపించింది
- అంతర్గత దర్యాప్తు, ఫుటేజ్, నివేదికలతో అతడ్ని నిలదీయగా సోర్స్ కోడ్‌ను దొంగిలించినట్లు అంగీకరించాడని తెలిసింది.

# ఇదీ నా హామీ!

- కార్యకర్తలకు ఇక అత్యధిక ప్రాధాన్యం ఇస్తా!!
- కోవిడ్ వల్ల పాలనపై గతంలో ఎక్కువ దృష్టించా
- కూటమి ప్రభుత్వంలో ఆటవిక రాజ్యం
- యథేచ్ఛగా అమలులో రెడ్‌బుక్ రాజ్యాంగం
- భీమవరం నియోజకవర్గం వైసీపీ కార్యకర్తల సమావేశంలో మాజీ సీఎం వైఎస్ జగన్



**అమరావతి**

నేను గట్టిగా హామీ ఇస్తున్నా.. జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం. క్రితంసారి, కోవిడ్ వల్ల పాలనపై ప్రత్యేక దష్టి పెట్టాల్సి వచ్చింది. అందుకే కార్యకర్తల గురించి పెద్దగా దృష్టిసారించలేక పోయాయని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో, పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి మరో మూడేళ్లు మాత్రమే మిగిలింది. మరి ఈ రెండేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికైనా మంచి జరిగిందా?. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగింది ఏమిటంటే.. గత ప్రభుత్వంలో - మిగతా3లో

# అరవ శ్రీధర్‌పై విచారణ షురూ

**కడప :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఏపీలో కూటమి ప్రభుత్వంలో కీలకమైన పార్టీగా ఉన్న జనసేన ఎమ్మెల్యే కు సంబంధించిన ఒక వీడియోను వైసీపీ బయట పెట్టింది. ఆ వీడియో అత్యంత దారుణంగా ఉంది. అందులో మాట్లాడిన భాష కూడా అత్యంత హేయంగా ఉంది.తిరుపతి జిల్లా రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ కు సంబంధించిన ఒక వీడియోను వైసీపీ బయట పెట్టింది..” ఏడాది క్రితం నుంచి ఒక మహిళను వేధిస్తున్నాడు. ఉద్యోగం పేరుతో ఆమెను ఇబ్బంది పెడుతున్నాడు. 2024 శాసనసభ ఎన్నికల్లో శ్రీధర్ రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి గెలిచారు. ఆయన గెలిచిన తర్వాత ప్రభుత్వ శాఖలో కిందిస్థాయి ఉద్యోగిగా పని చేస్తున్న ఓ మహిళ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేసింది. ఆ సందేశానికి శ్రీధర్ రిప్లై కూడా ఇచ్చారు.. ఇక అప్పట్నుంచి ఆమెతో శ్రీధర్ చనువు పెంచుకున్నారు. నీతో మాట్లాడాలి.. వ్యక్తిగతంగా కలవాలి అంటూ ఆమెకు అనేక సందర్భాలలో మెసేజ్ పెట్టారు. దీంతో ఆమె ఆందోళనకు గురైంది. ఆ తర్వాత ఎమ్మెల్యే గారూ ఇలా అంటున్నారు అంటూ సమాధానాన్ని దాటవేసిందని” వైసిపి ఆ వీడియోను ఉద్దేశించి వ్యాఖ్యానించింది.” నీ పేరు ఏంటి? తల్లిదండ్రులు ఎవరు? ఎక్కడ ఉద్యోగం చేస్తున్నారు? వివాహం జరిగిందా? భర్త ఏం చేస్తుంటాడు? పిల్లలు ఎంతమంది? మీ వయసు ఎంత? మీ ఇంటి చిరునామా చెప్పండి” అంటూ శ్రీధర్ ఆమె వివరాలు తీసుకున్నాడని వైసిపి పేర్కొంది.” ఆమె చెప్పిన వివరాల ఆధారంగా.. ఆ మహిళకు పేరెంట్స్ లేరని ఎమ్మెల్యే తెలుసుకున్నాడు. ఆమె భర్త ఐటి ఉద్యోగిగా హైదరాబాదులో పని చేస్తున్నాడని గుర్తించాడు. ఒకరోజు ఆమె ఇంటికి వెళ్ళాడు. ఆమెను కారులో ఎక్కించుకొని తీసుకెళ్లాడు. మార్గమధ్యలో ఒక గ్రామం సమీపంలో ఆమె మీద బలాత్కారం చేయబోయాడు. ఆమె వారించినప్పటికీ.. జుట్టు పట్టుకొని కారులోనే దారుణం చేశాడు. అంతేకాదు పలుమార్లు ఆమెపై ఇలానే చేశాడు. ఆ తర్వాత భర్తకు విడాకులు ఇవ్వాలని ఒత్తిడి తీసుకొచ్చాడు. పెళ్లి చేసుకుంటానని బెదిరించాడు. దానికి ఆమె ఒప్పుకోక



పోవడంతో ఇబ్బంది పెట్టాడు. ఆమె భర్తకు ఫోన్ చేసి బీభత్సం సృష్టించాడు. దీంతో ఆ మహిళకు, భర్తకు విభేదాలు ఏర్పడ్డాయి. తాను చెప్పినట్టు విడాకులు ఇవ్వకపోతే ఆ మహిళ మూడు సంవత్సరాల కుమారుడిని చంపేస్తానని హెచ్చరించాడు. పథకాలంగా శ్రీధర్ ఇలా వేధిస్తూ ఉండడంతో ఆ మహిళ తట్టుకోలేకపోయింది. చివరికి ఆ వివరాల మొత్తం బయటపెట్టింది. జనసేన ఎమ్మెల్యే ఈ స్థాయిలో అరాచకానికి పాల్పడడాన్ని చూస్తుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందో అర్థం చేసుకోవచ్చని” వైసీపీ సోషల్ మీడియా పేర్కొంది.

నా కొడుకు చాలా మంచోడు

జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మీద వచ్చిన ఆరోపణలపై ఆయన తల్లి ప్రమీల స్పందించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అయిన అరవ శ్రీధర్ వీడియో అంటూ వైసీపీ ఓ వీడియో రిలీజ్ చేసింది. ఆ తర్వాత ఆ వీడియోలో ఉంది తానేనంటూ ఓ మహిళ వీడియో రిలీజ్ చేసింది. ఈ వీడియోలో అరవ శ్రీధర్ మీద లైంగిక వేధింపులు, అత్యాచారం ఆరోపణలు చేసింది. ఈ నేపథ్యంలో ఈ ఆరోపణలపై అరవ శ్రీధర్ తల్లి స్పందించారు. విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మహిళ ఆరోపణలను ఖండించారు.రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మీద మహిళ లైంగిక ఆరోపణల వ్యవహారం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మహిళ ఆరోపణలపై ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తల్లి ప్రమీల స్పందించారు. తన కుమారుడిపై వచ్చిన ఆరోపణలపై మంగళవారం సాయంత్రం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఆరోపణలను అరవ శ్రీధర్ తల్లి తీవ్రంగా ఖండించారు. ఆ మహిళ కులం పేరు చెప్పిన తన కుమారుడికి దగ్గరైందని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత ఇంటికి రావటం మొదలుపెట్టిందని.. పగలు, రాత్రీ తేడా లేకుండా ఫోన్లు కూడా చేసేదని ఆరోపించారు. అరవ శ్రీధర్‌ను పెళ్లిచేసుకోమంటూ చాలాసార్లు బ్లాక్ మెయిల్ చేసిందని ఎమ్మెల్యే శ్రీధర్ తల్లి ప్రమీల ఆరోపించారు. సాయం కోసం వచ్చి.. తన బిడ్డను అభాసుపాలు చేసిందంటూ అరవ శ్రీధర్ తల్లి ప్రమీల ఆరోపించారు.ఆడపిల్ల జీవితం నాశనం చేయకూడదనే ఉద్దేశంతో ఇప్పటి వరకూ ఓపికగా ఉన్నామని అన్నారు. మహిళ వేధింపులపై జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేశామని ప్రమీల చెప్పుకొచ్చారు. .ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంలో ఎవరు నిజం.. ఎవరు అబద్ధమనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు జనసేన ఎమ్మెల్యే అయిన అరవ శ్రీధర్ మీద ప్రభుత్వ ఉద్యోగిని అయిన ఓ వివాహిత ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఫేస్‌బుక్ ద్వారా కలిగిన పరిచయాన్ని ఆసరాగా తీసుకుని అరవ శ్రీధర్ తనను బెదిరించి.. అత్యాచారం చేశారంటూ సంచలన ఆరోపణలు చేసింది. ఆ తర్వాత గర్భం దాల్చితే పెళ్లి చేసుకుంటానని నమ్మించి అబార్షన్ కూడా చేయించారంటూ ఆరోపించటం తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది.అలాగే అరవ శ్రీధర్‌విగా చెప్తున్న వీడియోలను కూడా సోషల్ మీడియాలో వైసీపీ షేర్ చేసింది. అలాగే అరవ శ్రీధర్ మీద చర్యలు తీసుకోవాలని వైసీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ మహిళా కమిషన్ సైతం జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం మీద స్పందించింది. ఏపీ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ ఈ వ్యవహారంపై స్పందించారు. రాయపాటి శైలజ బాధితురాలితో ఫోన్ ద్వారా మాట్లాడినట్లు తెలిసింది. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# లోకేష్‌కు, పవన్‌కు ప్రమోషన్


**విజయవాడ :** ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతోంది. మరో నెలలో రెండేళ్ల పాలన పూర్తవుతుంది. ఇప్పటివరకు సజావుగా పూర్తి చేసామన్న సంతృప్తి కూటమిలో ఉంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని చెబుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో రాజకీయ నిర్ణయాల దిశగా కూటమి ముందుకు వెళ్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. మంత్రి నారా లోకేష్ ప్రమోషన్, పట్టాభిషేకం వంటి ప్రచారం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఇటువంటి తరుణంలో పవన్ పాత్ర ఎలా ఉండబోతుంది అనేది చర్చ. ఒకవేళ లోకేష్ కు ప్రమోషన్ కల్పించాలంటే పవన్ నుంచి అభ్యంతరం రాదా? అనే చర్చ కూడా బలంగా సాగుతోంది. అయితే ఏది ఏమైనా మూడు పార్టీలు కలిసి ముందుకెళ్లాలని బలంగా నిర్ణయించుకున్నాయి. అందుకే కూటమి అంతర్గత నిర్ణయాలు సైతం మూడు పార్టీల మధ్య జరగాలన్నది ఒక ప్రతిపాదనగా ఉన్నట్లు తెలుస్తోంది.2027 ద్వితీయార్థంలో మంత్రి నారా లోకేష్ ప్రమోషన్ ఉంటుందన్న చర్చ నడుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవితో పాటు డిప్యూటీ సీఎం హోదా కల్పిస్తారని టాక్ నడుస్తోంది. కానీ ఇప్పటికే పార్టీ పై పూర్తిస్థాయిలో పట్టు సాధించారు లోకేష్. ఆపై తన మంత్రి పదవి విషయంలో సైతం సక్సెస్ అయ్యారు. పెట్టుబడుల సాధన, పరిశ్రమల ఏర్పాటు వంటి విషయంలో విజయం సాధించారు. తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. అదే సమయంలో బిజెపి అగ్ర నేతల ఆశీస్సులు కూడా అందుకున్నారు. వారి అభిమానాన్ని చూరగొన్నారు. అయితే ఏకంగా లోకేష్ కు ముఖ్యమంత్రి పదవి కట్ట పెడతారన్న ప్రచారం నడుస్తోంది. అయితే అంతటి సాహసానికి దిగుతారా అనేది చర్చ. ఎందుకంటే అమరావతి రాజధానిని ప్రాధాన్యత ప్రాజెక్టుగా తీసుకున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థల ఏర్పాటు జరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అధికార మార్పిడి జరిపితే దాని ప్రభావం తప్పకుండా ఉంటుంది. అందుకే ఇందులో ఎంత మాత్రం నిజం లేదని తెలుస్తోంది.రాష్ట్రంలో లోకేష్ ప్రమోషన్, పవన్ కళ్యాణ్ కు



ప్రత్యామ్నాయ అవకాశాలు జరగాలంటే 2029 ఎన్నికల తరువాతే. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఏపీలో మంత్రిగా ఉన్నారు. ఆపై డిప్యూటీ సీఎం హోదాలో కొనసాగుతున్నారు. మరోవైపు సనాతన ధర్మం అంటూ జాతీయ స్థాయిలో సైతం ప్రభావం చూపుతున్నారు. తరచూ వివిధ రాష్ట్రాలను సందర్శిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో సైతం వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో పవన్ కళ్యాణ్ ద్వారా రాజకీయం చేయాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. ఈ పరిస్థితులు చూస్తుంటే 2029 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఎంపీగా పోటీ చేసి కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లడం ఖాయమని తెలుస్తోంది. కేంద్ర క్యాబినెట్ లో కీలక బాధ్యతలు కట్టబెట్టి జాతీయస్థాయి రాజకీయాల కోసం పవన్ కళ్యాణ్ ను వాడుకుంటారు అన్న చర్చ జోరుగా సాగుతోంది.2029 సార్వత్రిక ఎన్నికలతోపార్టీ ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. మూడు పార్టీలు ఉమ్మడిగా ముందుకు వెళ్తాయి. పవన్ కళ్యాణ్ ఎంపీగా పోటీ చేస్తారు. లోకేష్ తిరిగి అసెంబ్లీకి పోటీ చేస్తారు. కూటమి తప్పకుండా అధికారంలోకి వస్తుందన్న నమ్మకం వారిలో ఉంది. అప్పుడు కూడా చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టడం ఖాయం. కేంద్రంలో పవన్ కళ్యాణ్ తిరుగులేని శక్తిగా ఉంటారు. ఏపీలో కూటమికి రక్షణ కవచంగా నిలుస్తారు. అటువంటి సమయంలో చంద్రబాబు వయసు దృష్ట్యా సీఎం పదవి నుంచి తప్పుకుంటే లోకేష్ కు పట్టాభిషేకం చేయడం ఖాయం. కేంద్ర పెద్దల భరోసాతో, పవన్ కళ్యాణ్ సమ్మతితో ఇది జరిగే అవకాశం ఉంది. అంటే రాష్ట్రంలో పదవుల మార్పు అనేది 2029 ఎన్నికల్లో విజయాలను అనుసరించి ఉంటుంది. అంతవరకు ఎటువంటి మార్పు ఉండదు అన్నది విశ్లేషకుల మాట. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఏజెన్సీ ప్రాంతాలను హడలెత్తిస్తున్న పులి

**ఏలూరు :** తెలంగాణలోని కావడిగుడ్ల ప్రాంతం నుండి ఏపీలోకి ప్రవేశించిన ఒక పెద్ద పులి, గత నాలుగు రోజులుగా ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం మండలా ల్లోని ఏజెన్సీ గ్రామాలను వణికిస్తోంది. పందిరిమామిడ గూడెం, ఇనుమూరు, గాడిదబోరు, అంతర్వేదిగూడెం వంటి ప్రాంతాల్లో సంచరిస్తూ ఇప్పటికే కొన్ని పశువులపై దాడి చేసిన ఈ పులి, తాజాగా కన్నాపురం ఫారెస్ట్ పరిధిలోని బిలిమిల్లి గ్రామంలో మరో రెండు పశువులను హతమార్చింది. దాంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో పొలాలకు వెళ్లడానికి కూడా రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరూ పనికి వెళ్లడం లేదని, పులిని త్వరగా పట్టుకోవాలని అటవీశాఖ అధికారులను కోరారు.కొయ్యలగూడెం, బుట్టాయగూడెం పరిసర ప్రాంతాలవారు సాయంత్రం తరువాత ఒంటరిగా తిరగవద్దని, పొలాలకు కూడా వెళ్లవద్దని కన్నాపురం రేంజ్ అధికారి భానుప్రకాశ్, ఎమ్మార్వో నాగరాజు, సబ్ డీఎఫ్ఓ వెంకట సుబ్బయ్య ప్రజలను హెచ్చరించారు. ఈ క్రమంలోనే దిప్పకాయలపాడు - బిలిమిల్లి మధ్య రోడ్డు పక్కన ఉన్న మొక్కజొన్న తోటలో పులి కదలికలు డ్రోన్ కెమెరాకు చిక్కాయి. కెమెరా అలజడికి పులి పరుగులు తీయడంతో



స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.పులి సంచారం దృష్ట్యా అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి ఆచూకీని నిరంతరం పర్యవేక్షించేందుకు 19 ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేయడమే కాకుండా, దానిని బంధించేందుకు రెండు బోనులను కూడా సిద్ధం చేశారు. రాత్రి వేళల్లో పులి సుమారు 15 కిలోమీటర్ల మేర ప్రయాణించే అవకాశం ఉందని, అది కరగపాడు, కొవ్వాడ మీదుగా నేషనల్ పార్కులోకి ప్రవేశించవచ్చని డీఎఫ్‌వో పి.వి. సందీప్‌రెడ్డి అంచనా వేశారు. ఈ లోపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరోవైపు, పులి ఆవాస ప్రాంతాలకు చేరువలో ఉండటంతో అధికారులు ప్రజలను హెచ్చరించారు. సబ్ డీఎఫ్‌వో వెంకట సుబ్బయ్య, తహసీల్దారు నాగరాజు ఆధ్వర్యంలో గ్రామాల్లో టాంటాం వేయించి, ప్రజలు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు రావద్దని, పొలాలకు వెళ్లవద్దని సూచించారు. బుట్టాయగూడెం-కన్నాపురం మార్గంలో పులి రహదారి దాటుతుండగా కారు యజమానులు గమనించినట్లు సమాచారం అందడంతో, ఆ పరిసర ప్రాంత వాసులు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలో బిల్లిమిల్లిలో పెద్ద పులి సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. దిప్పకాయలపాడు, బిల్లిమిల్లి మధ్యలో రోడ్డు పక్కన తోటలో డ్రోన్ కెమెరాకు చిక్కిన పులి చిక్కింది. అయితే కెమెరా అలజడికి భయపడిన పులి అక్కడినుంచి పరుగులు తీసినట్లు అధికారులు గుర్తించారు. చుట్టుపక్కల ప్రాంతాలవారు పులి ఎప్పుడు తమపై దాడి చేస్తుందేమోనని భయంతో వణికిపోతున్నారు.

## సోలార్ కోసం తాడిపత్రిలో 2,648 ఎకరాలు

-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయంలో సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించిన వివరాలు ఇలా..

చిత్తూరు జిల్లా, పలమనేరులోని లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్‌కు చెందిన 33 ఎకరాల భూమిని వెంకటేశ్వర వెటరినరీ యూనివర్సిటీ నుండి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, పలమనేరుకు బదిలీ చేయడానికి అనుమతి ఇచ్చింది. పిడుగురాళ్ళలో 100 ఎంబీబీఎస్ సీట్లతో కొత్త మెడికల్ కాలేజీ ఏర్పాటుకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులను క్యాబినెట్ ఆమోదించింది. జాతీయ వైద్య కమిషన్ నిబంధనల ప్రకారం ఇక్కడి ఆసుపత్రి బెడ్ల సంఖ్యను 330 నుండి 420కి పెంచారు. ఈ కాలేజీ, ఆసుపత్రి నిర్వహణ కోసం మొత్తం 837 పోస్టులను మంజూరు చేశారు. దీనివల్ల స్థానిక ప్రజలకు మెరుగైన వైద్యంతో పాటు, మెడికల్ విద్యార్థులకు మంచి శిక్షణ అందుతుంది. రాష్ట్రవ్యాప్తంగా హౌసింగ్ యూనిట్లు, మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం నుండి రూ.4,451 కోట్ల టర్మ్ లోన్ పొందేందుకు ప్రభుత్వ హామీ కల్పించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ దశల్లో ఉన్న 2.61 లక్షల ఇళ్లను జూన్ 2026 నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం. పిఎంఏవై1.0 క్రింద ఇళ్లు / స్థలాలు కావాలని దాదాపు 10 లక్షల మంది ధరఖాస్తుచేస్తుకున్నారు, అవి పరిశీలనలో ఉన్నాయి. వీటిలో దాదాపు 7.50 లక్షల వరకూ అర్హులు ఉండవచ్చు. దాదాపు 2.50 లక్షల మందికి ఇళ్లు స్థలాలు లేవని సర్వేలో తెలిసింది. పిఎంఏవై1.0 లో ఉన్నగహాలను అన్నింటినీ అక్టోబరు కల్లా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారు. తదుపరి 7.50 లక్షల గహాలను కూడా చేపట్టడం జరుగుతుంది. 2029 కల్లా రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలకు అందరికీ శాశ్వత గహాలు, ఇళ్ల స్థలాలు సమకూర్చాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం.

అమరావతిలో ల్యాండ్ పూలింగ్ కింద రైతులకు ఇచ్చిన ప్లాట్లలో వాస్తు పరంగా కొన్ని ఇబ్బందులు (రోడ్డు హిట్స్) ఉన్నాయని గుర్తించారు. ఇలాంటి అభ్యంతరాలు ఉన్న 112 ప్లాట్లను రద్దు చేసి, వారికి లాటరీ ద్వారా వేరే ప్లాట్లు ఇవ్వనున్నారు. అయితే ఈ సదుపాయం కేవలం ఇంకా ఎవరికీ అమ్మని (మ్యుటేషన్ అవ్వని) ప్లాట్లకు మాత్రమే వర్తిస్తుంది. రామాయపట్నం పోర్ట్ ఇండస్ట్రియల్ హబ్ పోర్ట్ చుట్టుపక్కల ఉన్న రావురు, చెవురు గ్రామాల్లో సుమారు 1831 ఎకరాల సేకరణను లక్ష్యంగా పెట్టుకున్నారు. కొన్ని గ్రామ పంచాయతీలు తీర్మానం ఇవ్వడానికి నిరాకరించినా, ప్రజలందరికీ మేలు చేసే పారిశ్రామికాభివద్ధి కాబట్టి ప్రభుత్వం ఆ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుంది. ఇక్కడ పరిశ్రమలు రావడం వల్ల వెనుకబడిన ప్రాంతాల రూపురేఖలు మారనున్నాయని తెలిపారు.

## ఇదీ నా హామీ!

-మొదటిపేజీ తరువాయి

ఉన్న పథకాలన్నీ రద్దయ్యాయి. మనం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేవాళ్లం. మ్యానిఫెస్టోను భగవద్గీతగా భావించేవాళ్లం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తపన పడే వాళ్లం. కోవిడ్ వంటి సంక్షోభంలో కూడా ఏ రోజూ ఏ హామీ ఎగ్గొట్టాలని అనుకోలేదు. ప్రభుత్వానికి ఎన్ని సమస్యలు ఉన్నా, వాటి కంటే ప్రజల సమస్యలు ఎక్కువని భావించి, చిరునవ్వుతో స్వీకరించాం. అన్ని హామీలు అమలు చేశాం. ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూశాం. ఆరోజు ఇంటింటికీ వెళ్లి ఏం చెప్పారు? ఏమన్నారు?. ఆ ఇంట్లో ఎవరైనా పిల్లాడు కనబడితే నీకు రూ.15 వేలు,అని, ఆ పిల్లల తల్లులు కనబడితే నీకు రూ.18 వేలు అని, ఎవరైనా ఒక యువకుడు కనిపిస్తే నీకు రూ.36 వేలు అని, కండువా కప్పుకుని రైతు కనిపిస్తే నీకు రూ.26 వేలు అని, ఇంకా పెద్దవాళ్లు కనిపిస్తే నీకు రూ.48 వేలు ఇస్తాం అని చెప్పారు. ఆ తర్వాత పచ్చిగా మోసం చేశారు. చివరకు గ్యాస్ సిలిండర్లలో కూడా మోసం చేశారు. ఏటా మూడు సిలిండర్ల చొప్పున రెండేళ్లకు కలిపి మొత్తం ఆరు సిలిండర్లు ఇవ్వాలి. కానీ, ఇచ్చింది ఒకటి, రెండు మాత్రమే.అది కూడా అందరికీ ఇవ్వలేదు. చివరకు అక్కడా అలా పచ్చిగా మోసం చేశారు. చంద్రబాబు ఇప్పటికే 20 నెలల్లోనే రూ.3 లక్షల కోట్లు అప్పు చేశాడు. అంటే మన హయాంలో 5 ఏళ్లలో చేసిన అప్పులో 95 శాతం ఇప్పటికే దాటాడు. మరి, ఆ డబ్బంతా ఏమైంది? ఎవరికి పోయింది? అన్న దానికి సమాధానం లేదు. అంతా దోచుకో. తినుకో. పంచుకో. అదే డీపీటీ. అదే మన కళ్ల ఎదుట కనిపిస్తున్న వాస్తవం. మద్యం మాఫియా. ప్రైం వేటు షాపులన్నీ లాటరీలో వాళ్ల మనుషులకే ఇచ్చుకున్నారు.గ్రామస్థాయిలో బెల్టుషాప్‌లు. ఇంకా వేలం పాట పాడి బెల్టుషాపులు ఇచ్చారు. ఎందుకంటే అక్కడ కార్యకర్తలు కొట్టుకోవద్దు కాబట్టి. ఇంకా అక్కడ పోలీసుల సహకారంతో మద్యం అమ్ముతున్నారు. మద్యం షాప్ పక్కనే పర్మిట్ రూం. అక్కడ పెగ్గుల్లో అమ్మకం. అక్కడా దోపిడి. వైన్‌షాప్‌ల్లో కూడా ఎక్కువ ధరకు అమ్మకాలు. ఎక్కడా ఎమ్మార్పీకి మద్యం అమ్మడం లేదు. బాటిల్ ప్లస్ రూ.20 వరకు వసూలు చేస్తున్నారు. ఇంకా ప్రతి నాలుగైదు బాటిళ్లకు ఒకటి నకిలీ. అలా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పక్కదోవ పడుతోంది. ఈరోజు ఇసుక ఫ్రీ అంటున్నారు. కానీ, ఎక్కడా ఫ్రీగా లేదు. ధర గతంలో కంటే డబుల్ రేటుకు అమ్ముతున్నారు. మన హయాంలో ఇసుక ద్వారా ఏటా రూ.750 కోట్ల ఆదాయం వచ్చేది. అయిదేళ్లకు కలిపి దాదాపు రూ.3,500 కోట్ల ఆదాయం వచ్చింది. ఈరోజు ఆ ఆదాయం రావడం లేదు. ఎక్కడ పడితే అక్కడ తవ్వేస్తున్నారు. ఇసుక తరలిస్తున్నారు. చివరకు ఏ ఒక్క గనిని వదలడం లేదు. సిలికా, మైకా, లాటరైట్, క్వార్ట్జ్.. ఏదీ వదలకుండా అన్నీ దోచుకుంటున్నారు. కూటమి నేతలు, ప్రజా ప్రతినిధుల బరితెగింపునకు అడ్డు లేకుండా పోయింది. మరోవైపు రాజకీయ కక్షలకు పాల్పడుతున్నారు. ఏ మనిషి తప్పు చేయకపోయినా తప్పుడు కేసులు పెట్టి, తప్పుడు సాక్ష్యాలు క్రియేట్ చేస్తున్నారు. అసలు తప్పు చేసిన వారిపై చర్య తీసుకోవడం లేదు. పైగా ప్రోత్సహిస్తున్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడు ఆ పని చేస్తున్నారు. విచ్చలవిడి దోపిడి. రెడ్‌బుక్ రాజ్యాంగం. పోలీసులు ఇష్టానుసారం కేసు పెడుతున్నారు. వ్యవస్థలన్నీ పతనం అయ్యాయి. మరోవైపు సంక్షేమ పథకాలన్నీ ఆగిపోయాయి. మరోవైపు ఎన్నికల హామీలు ఏవీ అమలు కాలేదు. అన్నీ మోసాలేనని అన్నారు.

## ఏపీలో పింఛనుదారులకు గుడ్ న్యూస్..
## ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

చేపట్టారు. సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేస్తారు. అయితే, ఈసారి ఫిబ్రవరి 1న రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు ఆదివారం కూడా వచ్చింది. ఈ కారణాల వల్ల సచివాలయ ఉద్యోగులతో పింఛన్ల పంపిణీ చేయించడం ఇబ్బంది అవుతుందని భావించిన ప్రభుత్వం, ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పింఛన్ల పంపిణీ తేదీలను ఇలా మార్చడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా పలు సందర్భాల్లో ప్రభుత్వం ఒకటో తేదీకి ముందే పింఛన్లు పంపిణీ చేసింది. సాధారణంగా నెల మొదటి తేదీన సెలవు దినం వచ్చినప్పుడు, లబ్ధిదారుల సౌకర్యం కోసం ముందుగానే నగదు పంపిణీ చేస్తున్నారు. ఇటీవలే జనవరి 1న నూతన సంవత్సరం సెలవు కావడంతో డిసెంబర్ 31నే పింఛన్లు అందజేశారు. ఇప్పుడు అదే తరహాలో ఫిబ్రవరి నెల పింఛన్లను కూడా ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించారు.

## అమరావతికి బాలయ్య దూరం

**అనంతపురం :** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కొంత ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్లు కనపడుతుంది. ఆయన హిందూపురం నియోజకవర్గానికే పరిమితమవుతున్నారు. ఆయన త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు వస్తారా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. నందమూరి బాలకృష్ణ ఉన్నది ఉన్నట్లు మాట్లాడతారు. ఏదీ మనసులో ఉంచుకోరు. అది శాసనసభ అయినా.. బహిరంగ సభ అయినా ఆయనకు ఒక్కటే. తాను అనుకున్నది బయటకు చెప్పేయడమే బాలకృష్ణకు అలవాటు. అదే అనేక సార్లు రాజకీయంగా పార్టీకి ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. గత నవంబర్ లో జరిగిన శాసనసభ సమావేశాల్లో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు కూటమిలోని పార్టీలను షేక్ చేశాయి.శాసనసభలో చిరంజీవిని ప్రస్తావన తెచ్చి టీడీపీ నాయకత్వానికి ఇబ్బందిగా మారారు. . ఇక అదే సమయంలో దీనిపై ఎవరు ఎంత రచ్చ చేసినా ఆయన నోటి నుంచి ఎటువంటి క్షమాపణ అన్న పదం రాలేదు. అందుకే నాడు చంద్రబాబు నాయుడు స్వయంగా పవన్ కల్యాణ్ ఇంటికి వెళ్లి మాట్లాడాల్సి వచ్చింది. ఇక ఆ వివాదం సద్దుమణిగిన తర్వాత నందమూరి బాలకృష్ణ ఏపీ రాజకీయాల గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. అసలు విజయవాడ కు రావడమే మానేశారు. తనకు ఏదైనా పనులు ఉన్నా హిందూపురం నియోజకవర్గంలో సమస్యలున్నా నేరుగా చంద్రబాబుకో, లోకేశ్ కో ఫోన్ చేసి పరిష్కరించుకుంటున్నారు

## సామూహిక వివాహాలకు ఆర్థిక సాయం...



**హోళగుంద, జనవరి 28, ప్రజా జ్యోతి:-** మహాశివరాత్రి శుభ సందర్భంగా మండల కేంద్రంలో శివస్వాములు నిర్వహించదలచిన సామూహిక వివాహాల కార్యక్రమానికి మండల నాయకులు రారావి ఎల్లప్ప,టిడిపి యూనిట్ ఇంచార్జ్ రారావి సిద్దు రూ.5,000/- ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా శివ స్వాములు నిర్వహిస్తున్న సామూహిక వివాహాల ధర్మ కార్యానికి చేయూతగా ఆర్థిక సహాయం అందించినట్లు వారు తెలిపారు. శివ స్వాములు మాట్లాడుతూ సామూహిక వివాహాలకు తమ వంతు ఆర్థిక సాయం అందించిన రారావి ఎల్లప్ప, సిద్దులపై శివుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించి అభినందించారు.

## ప్రమాదకరంగా మారిన వంతెన మార్గం



**మైలవరం (ప్రజా జ్యోతి) :** కడప జిల్లా మైలవరం మండలంలోని పొన్నంపల్లి గ్రామం నుంచి తొర్రివేముల గ్రామానికి వెళ్లే దారి ప్రస్తుతం అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో ఉన్న వంతెనకు చేరుకునే రోడ్డు పూర్తిగా మట్టిగా మారి, రాళ్లు చెదరచెదరగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వంతెన పక్కనే కాలువ ఉండటంతో, రాత్రి వేళల్లో లేదా వర్షాకాలంలో వాహనాలు అదుపుతప్పి కాలువలో పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రయాణించే సమయంలో ప్రమాద ముప్పు ఎక్కువగా ఉందని చెబుతున్నారు.ఈ మార్గం ద్వారా రోజూ రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుండటంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వంతెనకు వెళ్లే దారిని మరమ్మతులు చేయడంతో పాటు, భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో టీడీపీ కార్యకర్త మచ్చా నాగేశ్వరరావు దుర్మరణం

కడసారి చూపుకు తరలివచ్చిన పార్టీ శ్రేణులు

సహచరుడికి చివరి వీడ్కోలు

పార్టీ జెండాను కప్పి ఘన నివాళులు



**కూనవరం,జనవరి 28 (ప్రజాజ్యోతి):** కూనవరం తెలుగుదేశం పార్టీ క్రియాశీలక యువ కార్యకర్త మచ్చా నాగేశ్వరరావు (27) మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు.ఎటపాక మండలం బుట్టాయిగూడెం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకోగా, ఆయన మృతి పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.పార్టీ కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండి చురుకైన పాత్ర పోషించేవారు. పార్టీపై ఆయనకు ఉన్న అచంచలమైన అభిమానాన్ని చాటుతూ,"తాను మరణిస్తే తన భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ జెండా ఉండాలి" అని గతంలోనే తన చివరి కోరికను స్నేహితులు, సన్నిహితుల వద్ద వెల్లడించినట్లు తెలిపారు.ఆయన అకాల మరణానికి సంతాపం తెలుపుతూ,కూనవరం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎచ్చు రవి ఆధ్వర్యంలో కూనవరంలో బుధవారం అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు.మృతుని చివరి కోరిక మేరకు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారపాక శ్రీను బాబు, తెలుగు యువత ఉపాధ్యక్షులు గుర్రం వినయ్ మృతదేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని అశ్రునయనాలతో తమ ప్రియతమ సహచరుడికి చివరి వీడ్కోలు పలికారు.ఒక మంచి, అంకితభావం కలిగిన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని నాయకులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

## నిజంగా, భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో 'పంజాబ్ కేసరి'




పోరుమామిళ్ల అర్బన్ జనవరి 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి) : లాలా లజపతిరాయ్ గారి పాత్ర చిరస్మరణీయం. బ్రిటిష్ పాలకుల గుండెల్లో నిదురపోయిన ఆ సింహం జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన బాధ్యత.ఆయన గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు లాలా లజపతిరాయ్ స్ఫూర్తిదాయక ప్రస్థానం లాల్-బాల్-పాల్: బాల గంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్?లతో కలిసి ఆయన 'లాల్-బాల్-పాల్' త్రయంగా ప్రసిద్ధి చెందారు. వీరు స్వదేశీ ఉద్యమానికి, అతివాద ధోరణికి పునాదులు వేశారు. సైమన్ కమిషన్ వ్యతిరేక పోరాటం: 1928లో "సైమన్ గో బ్యాక్" అంటూ ఆయన చేసిన గర్జన భారత చరిత్రలో ఒక మైలురాయి. ఆ సమయంలో జరిగిన లాఠీ ఛార్జ్ ఆయన మరణానికి కారణమైనప్పటికీ, ఆయన పలికిన "నా శరీరంపై పడిన ప్రతి లాఠీ దెబ్బ, బ్రిటిష్ సామ్రాజ్య శవపేటికకు ఒక్కో మేకు అవుతుంది" అనే మాటలు చివరకు నిజమయ్యాయి.సామాజిక మరియు విద్యా సేవ కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (ాచీదీ) స్థాపనలో కీలక పాత్ర పోషించారు. దయానంద ఆంగ్లో-వేదిక్ (ణూఎ) పాఠశాలల ద్వారా విద్యా వ్యాప్తికి కృషి చేశారు."వ్యక్తులు చనిపోవచ్చు, కానీ ఆలోచనలు ఎప్పటికీ మరణించవు." --- లాలా లజపతిరాయ్ దేశం కోసం ప్రాణాలర్పించిన అటువంటి మహనీయుని ఆశయాలను గౌరవిస్తూ నివాళులు అర్పిద్దాం.నల్లేరు విశ్వనాధరెడ్డి బద్వేల్ నియోజకవర్గ్ా=జూ అదనపు సమన్వయకర్త

## డొంకరాయిలో ముగిసిన ముచ్చటైన వేడుకలు

అలరించిన వార్షికోత్సవం, వీడ్కోలు సభ

నాడు చదువుకున్న బడిపై మమకారం చాటుకున్న పూర్వ విద్యార్థులు



**మోతుగూడెం,జనవరి 28 (ప్రజాజ్యోతి) :** పోలవరం జిల్లా డొంకరాయి గ్రామంలో గత రెండు రోజులుగా పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక జిల్లా పరిషత్, మండల పరిషత్ మరియు గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం, పాఠశాల వార్షికోత్సవం మరియు పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత వైభవంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారికంగా నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలతో సందడి చేసిన పూర్వ విద్యార్థులు ఈ వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది ఈ స్కూల్ లో చదువుకున్న పూర్వ విద్యార్థులు. సుదూర ప్రాంతాలలో స్థిరపడినప్పటికీ, తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.విద్యార్థులతో కలిసి ఆటపాటలు, డ్యాన్సులతో కేరింతలు కొట్టి సందడి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థుల సంఘం తరపున పలు బహుమతులను అందజేశారు. ప్రతిగా విద్యార్థులు తమ గురువులను, పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ మరియు హెచ్?ఎం ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ.. "డొంకరాయి పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం మరువలేనిది. లక్షలాది రూపాయలు వెచ్చించి పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం అభినందనీయం" అని కొనియాడారు.పూర్వ విద్యార్థులు కృష్ణ, రాజగోపాల్ భావోద్వేగంతో మాట్లాడుతూ.. "డొంకరాయి అనే పేరు వింటేనే మాకు ఎంతో సంతోషం కలుగుతుంది. ఇక్కడ చదువుకున్న జ్ఞాపకాలు మమ్మల్ని ఏటా ఇక్కడికి రప్పిస్తున్నాయి. మేం ఎంత దూరంలో ఉన్నా, ఎంత ఖర్చయినా మా ఊరు, మా స్కూల్ కోసం వస్తూనే ఉంటాం.ఈ గ్రామంపై మాకు విడదీయలేని బంధం ఉంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెచ్?ఎం నాగేంద్ర, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు రాజారావు, రెడ్డి, రమణమూర్తి, శ్రీను మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాపం పసివాళ్ళు వార్తకు స్పందన!..

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి!..

తెలుగుదేశంపార్టీ,మండల అధ్యక్షులుబొర్రా నరేష్ కుమార్!..

**వి.ఆర్.పురం,జనవరి28(ప్రజాజ్యోతి) :** పాపం పసివాళ్ళు ప్రజాజ్యోతి పత్రికలో వచ్చినవార్తకు స్పందించిన, అది కారులు,పార్టీ అధిష్టానం,వివరాల్లోకి వెళితే!పోలవరంజిల్లా, చింతూరు డివిజన్,వరరామచంద్రాపురం మండలం,రేఖపలి పంచాయతీలోని,గొల్లగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగుల సమస్యలపై రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు! మిరియాల శిరీషాదేవి,ఆదేశాలమేరకు తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, మండల నాయకులతో కలిసి దివ్యాంగులైన మోడెం మహేష్,లక్ష్మీ,దంపతులక పిల్లలు స్పందన,సంతోష్?,లనువారి నివాసంలో కలిశారు. ఈసందర్భంగా బొర్రా నరేష్ కుమార్,మాట్లాడుతూ, దివ్యాంగుల సమస్యలను తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీఇచ్చారు. ఇదిమాటల ప్రభుత్వం కాదని, చేతలప్రభుత్వమనిఅన్నారు. ప్రజలకష్టాలను తనకష్టాలుగా భావించి ప్రతీ కుటుంబానికి న్యాయంచేయడమే లక్ష్యంగా!శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి,పనిచేస్తున్నారని తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్పి.టి.సి, ముత్యాల రామారావు, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పాయం రామారావు, నాయకులు మామిడి రాజు,బింగి విష్ణు మూర్తి,వీర్ల శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోలి సత్తిబాబు, అప్పన్న బాబు,పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద్,తదితరులు నాయకులు హాజరయ్యారు.



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

25 Jan 2026 - Page 4

### పాపం పసివాళ్ళు!.. ఆదుకోవాలని ప్రజాధర్బార్ లో వేడుకోలు!..

వి.ఆర్.పురం,జనవరి24(ప్రజాజ్యోతి)పేగుబంధం,కన్నప్రేమ,మమకారం ,ఉన్నా!నిరుపేద కుటుంబం,ముక్కుపచ్చలారని ఈ పసిపిల్లలను,ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకొంటున్నారు.వివరాల్లోకి వెళ్తే పోలవరంజిల్లా రంపచోడవరం నియోజకవర్గం, వరరామచంద్రాపురం,మండలం,రేఖపల్లి, పంచాయతీలోని గొల్లగూడెం గ్రామంలో మోడెం మహేష్,లక్ష్మీ, దంపతులు అబ్బాయి,అమ్మాయి,ఇద్దరూ వికలాంగులే,కూలి చేస్తే జీవనం లేకుంటే పస్తులే!ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా కనికరించే నాధుడే కరువయ్యారు.మాటలు రావు,కాళ్ళున్నా చచ్చుపడి పోయాయి,చేతులు ఉన్నా పని చేసే పరిస్థితి లేదు.వికిడిలోపం,జ్వరం వచ్చినా,ఇతరత్రా ఏమైనా వచ్చినా చెప్పుకోలేని ఇబ్బందులు,దర్బార్ లోనైనా ఆదుకుంటారో లేదోనని ఆవేదన చెందుతున్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు,ఈనిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కన్నీటిపర్యంతంతో వేడు కొంటున్నారు.



## ప్రజలకు చేరువగా సేవా సేతు



**బాపట్ల జనవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి మరింత చేరువగా సేవలు అందించేందుకు బాపట్ల సేవా సేతు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు.బాపట్ల జిల్లాకు ప్రత్యేకంగా రూపొందించిన వెబ్?సైట్ అమలు విధానంపై బుధవారం స్థానిక కలెక్టరేట్?లో సంక్షేమ శాఖల అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో హైబ్రిడ్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో నివసిస్తున్న విద్యార్థుల సమస్యలను ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. బాపట్ల ఈ ఎల్ 91.కం అనే ప్రత్యేక వెబ్?సైట్?ను జిల్లా అవసరాలకు అనుగుణంగా రూపొందించినట్లు వెల్లడించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, బాలసదన్, బధిరుల పాఠశాలల్లోని విద్యార్థులకు అవసరమైన వసతులు, సమస్యలను ఈ వెబ్?సైట్?లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి వసతి గృహానికి సంబంధించిన పూర్తి చిరునామా, సంక్షేమ అధికారుల సంప్రదింపు నెంబర్లు అందులో పొందుపరచాలని తెలిపారు.విరాళాలు అందించేందుకు ముందుకు వచ్చే దాతలకు ఈ వెబ్?సైట్ ఒక వేదికగా నిలుస్తుందని, వారు అందించిన సహాయాన్ని ఇతరులకు ప్రేరణగా మారేలా వెబ్?సైట్?లో ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పూర్వ విద్యార్థుల వివరాలు సేకరించి వాట్సాప్ గ్రూపుల ద్వారా అనుసంధానం కల్పించాలని సూచించారు.బాపట్ల జిల్లాకు ప్రత్యేక గుర్తింపుగా ప్రత్యేక లోగో రూపొందించాలని, వెబ్?సైట్?ను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వెబ్?సైట్ రూపకల్పనలో జీఎస్?డబ్ల్యూఎస్ జిల్లా కోఆర్డినేటర్ పి.యశ్వంత్ చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి కే.సత్యనారాయణ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, బీసీ సంక్షేమ అధికారి శివలీల, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్, జీఎస్?డబ్ల్యూఎస్ జిల్లా కోఆర్డినేటర్ పి.యశ్వంత్?తో పాటు వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## బాలిక మృతికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి



**గుత్తి జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తి మండలం బేతపల్లి గ్రామంలో ఈనెల 16వ తారీఖున చాకలి లక్ష్మి పైన పెట్రోల్ పోసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని గుత్తి మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ రోజు ఐద్వా మండల కార్యదర్శి రేణుక, మండల అధ్యక్షులు రేవతి, ఙఖీ× మండల కార్యదర్శి అశోక్ బేతపల్లి కి వెళ్లి లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు, నాయకురాలు రేణుక మాట్లాడుతూ ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు లక్ష్మీ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐద్వా మండల నాయకులు రేవతి ,ఊర్మిళ, ఓన్నూరమ్మ ,ఙఖీ× నాయకులు అశోక్ ప్రభుత్వాన్ని కోరారు .ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గుత్తి పోలీసు వారు కఠినంగా వ్యవహరించాలని తెలిపారు,గుత్తిలో గంజాయి ,మద్యపానం తదితర అంశాలపై కఠినంగా ఉండాలని తెలిపారు

## రమణీయం....సిద్దేశ్వరుని రథోత్సవం....

అంగరంగ వైభవంగా శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం...

వేలాది మంది భక్తుల నడుమ కోలాహలంగా సాగిన వేడుకలు...




**హోళగుంద, జనవరి 28,ప్రజా జ్యోతి న్యూస్:-** మండల కేంద్రంలో స్థానిక కొండ గుహలలో వెలసి కోరిన వారి కోర్కెలను తీర్చే శ్రీ సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవం బుధవారం వేలాదిమంది భక్తుల కోలాహలాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.బుధవారం ఉదయం నుండి స్థానిక సిద్దేశ్వర ఆలయంలో ఆంధ్ర, కర్ణాటక రాష్ట్ర ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ పురోహితులు నిర్ణయించిన సమయంలో స్వామివారి మూల విగ్రహాలకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించి, రథంలో మూల విగ్రహాలను ఉంచి తేరు వీధిలో అశేష భక్తజనుల జయ జయ ధ్వనుల మధ్య రథాన్ని జయ జయ సిద్దేశ్వర...అంటూ ఎదురు బసవన్న గుడి వరకు రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవమనంతరం స్థానిక బస్టాండులో ప్రదర్శించిన "వీరాభిమన్య కాలిగ" అనే కన్నడ బయలు నాటకము అందరిని అలరించింది.అలాగే ధర్మ పోరాటం అనే తెలుగు సినీ గీతాలాపనుల కలిగిన నాటకం కూడా యువకులు కేరింతలు కోలహాలతో అందరిని ఆహ్లాదపరిచింది.రథోత్సవ నిర్వహణ కోసం ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్, సోదరులు హెచ్.శివశంకర్ గౌడ్, హెచ్.అమరగౌడ,రాజా సిద్ధార్థ గౌడ్ ,హరీష్ గౌడ్ తదితరులు ముందుండి రథోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.అలాగే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డి.ఎస్.పి వెంకట్రామయ్య ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో హోళగుంద,ఆస్పరి,చిప్పగిరి,ఎస్సైలు దిలీప్ కుమార్ గురజాల,సతీష్ కుమార్ తదితరులు గట్టి భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేశారు. రథోత్సవ వేడుకలను తిలకించడానికి ఆంధ్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి అశేషంగా భక్తులు తరలివచ్చారు.అలాగే మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ , తనయుడు చలవాది పంపాపతి, గ్రామ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ తమ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి గ్రామంలో రథోత్సవం కోసం ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టారు. రథోత్సవంలో భాగంగా నేడు లంక దహన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది.


# అసామాన్యమైన పోరాటాలు సి.పి.ఎం,పార్టీ సొంతం!..

ప్రజల్లో ఉంటాం!..

ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాం!..

సి.పి.ఎం,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్న బాబు!..



వి.ఆర్.పురం,జనవరి28(ప్రజాజ్యోతి)అసామాన్యమైన పోరాటాలు సి.పి.ఎం,పార్టీకే సొంతమని సి.పి.ఎం,పార్టీ మాజీ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, స్పష్టంచేశారు.బుధవారం ప్రజాజ్యోతి ప్రతినిధితో ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.ఈ సందర్భంగా కొన్ని విశేషాలు మీకోసం

(1:-ప్రశ్న:సి.పి.ఎం,పార్టీ నిర్మాణం విధివిధానాలుగురించి కొన్ని విషయాలు వివరిస్తారా?

(జవాబు:సి.పి.ఎం,పార్టీ అంటేనే క్రమశిక్షణ భాధ్యత,ప్రజల అవసరాల కోసం నిబద్ధతతో పనిచేసే ఏకైక పార్టీ సి.పి.ఎం, పార్టీ, అందులో సందేహం లేదు.

(2:-ప్రశ్న:వరరామచంద్రాపురం మండలంలో మీపార్టీ చేసిన పోరాటాలు వివరిస్తారా?

(జవాబు:నిరంతరం పోరాతునే ఉంటాం,మండలంలో పోరాటాలు చేసే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే సి.పి.ఎం, పార్టీనే ఎన్నో పోరాటాలు ఎన్నో నిర్బంధాలు, ఎన్నోకేసులు, జైలు జీవితం,మాకుకొత్తేమీకాదు.పోలవరం, కోసం చేసేశాం,పెద్ద మట్టపల్లి "టూ"తెల్లవారిగూడెం,నర్సింగ్ పేట రోడ్డు కోసం అలుపెరుగని పోరాటం చేశాం చేస్తున్నాం.కనీసం ప్రభుత్వాలు స్పందించే పరిస్థితి లేదు.కుందులూరు నుండి టేకులూరు సేమ్ పరిస్థితి.గత ప్రభుత్వంలో ఇదే పరిస్థితి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సేమ్ పరిస్థితి చెప్పేదానికి చేసే దానికి తేడా చాలా ఉంది.

(3:ప్రశ్న:-పెన్షన్ కోసం చాలా మంది సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు ఇప్పటి వరకు ఏమైనా పెన్షన్ దార్లతో పోరాటం నిర్వహించారా?

(జవాబు:మంచి ప్రశ్న వేశారు. ఉన్న దాంట్లో గుడ్డి కన్నా మెల్ల లాగా?కూటమి ప్రభుత్వం పెర్ఫార్మన్స్ కొంత పర్వాలేదు రెండు సంత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు రాష్ట్రంలో కానీ మండలంలో కానీ కొత్త పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ప్రమాణ స్వీకారం చేసే నాటికే సుమారు రాష్ట్రంలో 2 లక్షల మంది దరఖాస్తు చేసి ఉన్నారు.ప్రస్తుతం ఆసంఖ్య భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయి.ఇంతవరకు పెన్షన్ ఆప్షన్ ఇవ్వలేదు,జీ.ఓ,పాస్ చేసి సైట్ ఇవ్వాలని అప్పుడే పెన్షన్లు వచ్చే అవకాశాలు ఉంటాయి.ప్రకటనలు చేస్తే ఫలితం శూన్యం.పెన్షన్ల దారులతో సచివాలయాల ముందు ధర్నాలు చేసినా పెద్దగా స్పందన కనబడలేదు అయినా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తూనే ఉంటాం.

(4:ప్రశ్న:-ఉపాధిహామీ పథకం మార్పులు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది,దానిపై మీవాదన ఏంటీ?

(జవాబు:కేంద్రం ప్రభుత్వం అన్నీ తనకు అనుకూలంగా మార్చే ప్రయత్నమే చేసింది కమ్యూనిస్టు పార్టీ దేశంలో, రాష్ట్రంలో మేము అడ్డుకునే ప్రయత్నం చేసాం.మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం పేరును,!..(వి.వి.జి,)గా అంటే వికసిత్ భారత్ రోజ్ గార్,గా మార్చింది. నిధులు విడుదల చేయడంలో తార్కారం చేస్తుంది.గతంలో కేంద్ర ప్రభుత్వం90%శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం10%శాతం నిధులు విడుదల చేసేవి,..పేరు మార్చిన తర్వాత కేంద్రం60%శాతం,రాష్ట్రం 40%శాతం ఇస్తున్నారు ఇదేనా వికసిత్ భారత్ అని ఆయన ప్రశ్నించారు.దేశ వ్యాప్తంగా11%శాతం,రాష్ట్ర వ్యాప్తంగా56% శాతం 100 రోజులు పూర్తి చేసిన కుటుంబాలు ఉన్నాయన్నారు.మిగిలిన నిధులను రైతుల కోసం చెరువులు, గోకులాలు,పండ్ల తోటలు,వూటచెరువులు,కొత్త రోడ్ల నిర్మాణం చేస్తున్నారని వివరించారు. ఏది ఏమైనా ప్రక్షాళన చేసి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

(5:ప్రశ్న:-రాబోవు పంచాయతీ ఎన్నికల్లో మీపెర్ఫార్మన్స్ ఏలా ఉండబోతోంది?

(జవాబు:-ఏజెన్సీ గ్రామాల్లో మండలంలో ప్రజల కోసం మేమే పనిచేస్తున్నాం,ఎన్నికల్లో మాబలం మా అంచనాలు మాకున్నాయి.మేము ఏదైతే ఆశిస్తున్నాంమో దానికి తప్పకుండా రీచ్ ఔతామన్నారు.

(6:ప్రశ్న:చివరిగా పంచాయతీ ఎన్నికల్లో పొత్తులకు ఏమైనా అవకాశాలు ఉన్నాయా?

(జవాబు:-ఇంకా టైం ఉంది అప్పటి పరిస్థితిని బట్టి మా నిర్ణయాలు ఉంటాయి.

ప్రజాజ్యోతి న్యూస్ కి అద్భుతమైన ఇంటర్వ్యూ ఇచ్చారు.(మళ్లీ కలుద్దాం).

# పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాలపై కమిషనర్ విస్తృత పర్యటన



**బాపట్ల జనవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలో పట్టణాభివృద్ధి మరియు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తూ మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి బుధవారం విస్తృత పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని త్రాగునీటి సరఫరా వ్యవస్థను కమిషనర్ సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నీటి కొరత తలెత్తకుండా రోజువారీగా ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా చేపడుతున్న నీటి సరఫరా విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే ట్రాక్టర్ ట్యాంకర్లు సహా ఇతర మునిసిపల్ వాహనాల పనితీరును తనిఖీ చేసి, వాహనాలు నిర్ణీత సమయాల్లో విధులు నిర్వర్తించేలా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రజలకు అందాల్సిన సేవల్లో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని స్పష్టం చేశారు.తదుపరి సూర్యలంక రోడ్డు లోని చెత్త లోడింగ్ పాయింట్?ను కమిషనర్ సందర్శించారు. అక్కడి పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, తరలింపు విధానాలను పరిశీ లించి పనులు వేగవంతంగా నిర్వహించాలని, పరిసర ప్రాం తాల్లో దుర్వాసన, కాలుష్యం ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్యాడి శన్?పేట లోని రోడ్డు వివాద ప్రాంతాన్ని పరిశీలించిన కమి షనర్, స్థానికుల నుంచి సమ స్య వివరాలు తెలుసుకున్నారు. రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిబంధనల ప్రకారం సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని పట్టణ ప్రణాళిక అధికారిని ఆదేశించారు.ఈ పర్యటనలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్.ఆర్. కృష్ణారెడ్డి తో పాటు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న అర్జీదారులు



**ఆళ్లగడ్డ జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అర్జీదారులు పాల్గొనడం జరిగింది.ఆళ్లగడ్డ మండల పరిధిలోని ప్రజలు 100 కు పైగా అర్జీలు ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా ఉండడానికి ఇల్లు, వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్ పెంపు, రెవెన్యూ సమస్యలు, సీసీ రోడ్లు డ్రైనేజ్ వంటి సమస్యలు ఎన్నో నా దృష్టికి రావడం జరిగిందని ప్రజలు ఇచ్చిన అర్జీలకు సంబంధించిన అధికారులతో అక్కడే మాట్లాడి సమస్యలన్నీ త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశించారు.ఆళ్లగడ్డ మండలంలో ఏ సమస్యలు లేకుండా ప్రతి ఒక సమస్యను పరిష్కరించి ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామనిఆళ్లగడ్డ తాలూకా లో శ్రీకృష్ణదేవరాయల జయంతి రోజు చెప్పినట్టుగా రుద్ర వరం, చాగలమర్రి, ఆళ్లగడ్డ ఏరియాలో కాపు భవన్ కు సంబంధించి అర్జి పెట్టుకో వడం జరి గింది, కచ్చితంగా భవనాలకు సంబంధించిఅధికారులతో మాట్లాడి తక్షణమే కాపు భవనాలు కట్టే చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యేఅఖిలప్రియ తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే.....రోడ్డు సేఫ్టీ యొక్క ముఖ్య ఉద్దేశం. : వీ. రామారావ్, ఇన్స్పెక్టర్. గుత్తి PS



37 వ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈరోజు గుత్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు సేఫ్టీ మిషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

**రోడ్డు సేఫ్టీ మిషన్ -- ఉద్దేశ్యం :** రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం దీని ప్రధాన లక్ష్యం. సంక్షిప్తంగా చెప్పాలంటే రోడ్డు ప్రమాదాల్లో మరణాలు, గాయాలు తగ్గించడం. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించేలా ప్రజలను ప్రోత్సహించడం. సురక్షిత ప్రయాణ సంస్కృతిని పెంపొందించడం.

**గుత్తి మండల పరిధిలో ట్రాఫిక్ నిబంధనల అమలు :**


హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం పై చర్యలు, మద్యం సేవించి వాహనం నడపడం (Drink & Driv) పై నియంత్రణ. ఓవర్లోడింగ్ పై చర్యలు...రోడ్డు మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేయడం. ప్రమాదకర మలుపులు, బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనదారులను అప్రమత్తం చేయడం. సైన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం.

ప్రమాదానంతర సహాయం అంబులెన్స్ సేవలు వేగంగా అందేలా చూడటం గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందేలా చూడడం.తుది లక్ష్యం "ఒక్క ప్రమాదం కూడా జరగకుండా, ప్రతి ప్రయాణం సురక్షితంగా ఉండాలి" అన్నదే రోడ్డు సేఫ్టీ మిషన్ ఆశయం.ఈ కార్యక్రమంలో గుత్తి ౨ా× లు సురేష్ గారు అమీర్ ఖాన్ గారు మరియు సిబ్బంది అజాద్, నాగరాజు, భాషా సురేంద్ర పాల్గొన్నారు.

## రణస్థలం ప్రజల నీటి కల నెరవేర్చిన పిన్నింటి భానోజీ నాయుడు

- లక్ష క్యూబిక్ లీటర్ల నీటి ట్యాంకు కు కొత్త బోర్వెల్

- ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి కొరత రాకూడదన్నదే లక్ష్యం



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. లక్ష క్యూబిక్ లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి ట్యాంకు ను రణస్థలం పంచాయతీలో ఏర్పాటు చేశారు. పంచాయతీ వాసులకు ఎలాంటి ఆటంకాలు రాకుండా నిరంతర నీటి సరఫరా ఉండాలనే లక్ష్యంతో నూతనంగా బోర్ వెల్ వేయించామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా రణస్థలం ప్రజలకు నీటి కొరత రాకూడదన్నారు. ఇది పంచాయతీ ప్రజల చిరకాల వాంఛ అని , ప్రజల కోరికను నెరవేర్చడమే తన బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ లో కూడా నీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , మాజీ సర్పంచ్ మహాదాసు రమణయ్య , జనసేన నాయకులు రామారావు , యూట్యూబ్ రాఖీ రమణ , కెల్ల హేమంత్ ,వార్డ్ నెంబర్ కెల్ల లక్ష్మీ నాయుడు , గొర్లె భద్రయ్య , వార్డ్ నెంబర్ గోవింద , శ్రీను, చందక లక్ష్మణరావు, శంకరు వార్డ్ నెంబర్ వెంకట్రావు , అప్పారావు,జి కూర్మి నాయుడు ,సిమ్మనా వాళ్ళు రమణ , కోటి, నీలకంఠ యువత , యూత్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రిపోర్టర్ షరీఫ్ మాతృమూర్తి కన్నుమూత



**పొరుమామిళ్ల అర్బన్ జనవరి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** సూర్య రిపోర్టర్ షరీఫ్ మాతృమూర్తి మృతి పట్ల పలువురు ప్రముఖులు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ వార్త తెలుసుకున్న వెంటనే రాజకీయ మరియు సామాజిక రంగాలకు చెందిన నేతలు తరలివచ్చి ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు.షరీఫ్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ముఖ్యులు గోవిందరెడ్డి ఎమ్మెల్సీ నాగార్జున రెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు సి. భాష వైస్ ఎంపీపీ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి రంగ సముద్రం సర్పంచ్ రాజీవ్ బాషా మరియు ఇతర నేతలు.వీరందరూ షరీఫ్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తూ, ఆ కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు.

## వీర్ పరివార్ సహాయత యోజన పథకంపై అవగాహన



**కనిగిరి జనవరి 28 ప్రజాజ్యోతి :** మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలోని కాస్మో పొలిటిన్ క్లబ్ నందు మాజీ సైనిక ఉద్యోగులకు వీర్ పరివార్ సహాయత యోజన పథకంపై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవల అథారిటీ 'వీర్ పరివార్ సహాయత యోజన 2025' అనే పథకాన్ని ప్రారంభించిందని ఇది రక్షణ సిబ్బంది,మాజీ సైనికలు వారి కుటుంబాలకు న్యాయ సహాయాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించబడిందని అన్నారు.మాజీ సైనికులకు న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న ఉచిత సేవాలు గురించి వివరించారు. న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ కుటుంబ ఆస్తి, భూమి వివాదాలు లేదా గృహ సమస్యలకు సంబంధించిన చట్టపరమైన విషయాలలో కోర్టుకు హాజరు కావడం లేదా అనుసరించడం తరచుగా కష్టంగా భావించే మారుమూల ప్రాంతాలలో నియమించబడిన సిబ్బందికి ఈ పథకం ప్రత్యేకంగా వర్తిస్తుందని అన్నారు.న్యాయ సేవల అథారిటీకి చెందిన ప్యానెల్ న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు సైనికులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ 15100,ఉచిత ఆన్ లైన్ న్యాయ సేవలపై అవగాహన కలిగించారు.అనంతరం ఉచిత న్యాయ సహాయం ప్రచారంలో భాగంగా పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాజీ సైనికులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 28 :** చాగలమర్రి మండలం తహసీల్దార్ విజయ్ కుమార్ కు రి పబ్లిక్ డే నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ అవార్డు వచ్చినందువలన చాగలమర్రి ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు రవి ప్రకాష్, నారాయణ, కత్తి శ్రీను మరియు ఎం ఆర్ పి ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీపీ నిధులతో శంఖవరంలో సీసీ రోడ్లు నిర్మాణం



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ :** శంఖవరం గ్రామం లోని ?వైష్ణ విమాన్య కాలనీ లో ఎంపీపీ నిధులు ద్వారా మంజూరైన నిధులతో సీసీ రోడ్డు లకు శంకుస్థాపన ??చేసిన శంకవరం మండలం ఎంపీపీ పర్వతబిగుర్రాజు (రాజబాబు) పర్వత వివేక్ శంకు స్థాపనకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు మాట్లాడుతూ శంఖవరం గ్రామం అభివృద్ధికి నా వంతు కృషి నేను చేస్తానని అదేవి ధంగా శంఖవరం గ్రామ అభివృద్ధికి ఎన్ని ఆటంకాలు ఎదురైన వాటి పరిష్కారానికి అన్ని విధాల నా సహాయశాకరాలు ఉంటాయని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఎస్. ఐ గా ఎంపికైన కూలిబిడ్డ

- గోరింట సచివాలయ ఉద్యోగినిగా కొనసాగుతూ విజయం సాధించిన జీరు రమణమ్మ
- అభినందించిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**ఎచ్చెర్ల మండలం కూర్మినాయుడు పేట గ్రామానికి చెందిన జీరు రమణమ్మ ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో తన ప్రతిభ కనబరిచింది. ఎక్సైజ్ ఎస్. ఐ గా ఎంపికై తన సత్తా చాటుకుంది. ఈమె ప్రస్తుతం పొందూరు మండలం గోరింట సచివాలయంలో పంచాయతీ సెక్రటరీ గా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు క్రమశిక్షణ ,పట్టుదలతో చదువును కొనసాగిస్తూ సాధించిన ఈ విజయం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈమె తల్లిదండ్రులు వెంకటరెడ్డి ,దుర్గమ్మ .వీరు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తమ కుమార్తె ఇంతటి ఘన విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ఆమెను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఇటువంటి ప్రతిభావంతులు వెలుగులోకి రావడం సంతోషకరమని ,ఆమె భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆమె విజయం యువతకు ,ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈయనతో పాటు బొడ్డేపల్లి మాజీ బొడ్డేపల్లి సత్యం , కాలేపు శ్రీనివాస రావు,గ్రామస్తులు తదితరులు అభినందనలు తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న హనుమంత రాయుడు నీ పరామర్శించిన శ్రీ శ్రీ శ్రీ శ్రీనివాసులు ఆచార్య వర్యులు స్వామి..



**కంబదూరు జనవరి 28 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండల పరిధిలోని అచ్చంపల్లి గ్రామానికి చెందిన గతంలో ఆర్డిటి టీచర్ అ గా పనిచేసిన యు హనుమంత రాయుడు, గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న శ్రీ శ్రీ శ్రీ శ్రీనివాసులు ఆచార్య వర్యులు స్వామి, ఆయన స్వగ్రామానికి వెళ్లి ఆయన ను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. శ్రీనివాసులు స్వామి మాట్లాడుతూ నా చిన్ననాటి గురువు యు హనుమంత రాయుడు, అని తెలియజేశారు. మా గురువు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతు న్ని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. శ్రీనివాస్ స్వామి వారు ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తి పీఠాలు దర్శించిన మహా శివ భక్తుడు అని గ్రామ స్తులు తెలిపారు.

# జాతీయ తైక్వాండో పోటీల్లో మెడల్స్ సాధించిన చిన్నారులు



**బాపట్ల జనవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జాతీయ స్థాయిలో రాజస్థాన్ రాష్ట్రం జైపూర్?లోని ఎస్?ఎమ్?ఎస్ ఇండోర్ స్టేడియంలో జనవరి 18 నుంచి 23 వరకు నిర్వహించిన ఇండియా తైక్వాండో థర్డ్ కిడ్స్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ 2025--2026 పోటీల్లో బాపట్ల జిల్లాకు చెందిన చిన్నారులు మెడల్స్ సాధించారు.ఏఆర్ విభాగ కానిస్టేబుల్ మల్లెల విజయ్ బాబు కుమారుడు రంజయు లోచన్ (9 సం.) రజత పతకం, కుమార్తె నిక్షిప్త విజయ్ (7 సం.) కాంస్య పతకం గెలుచుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ కలెక్టరేట్?లో చిన్నారులను ప్రత్యేకంగా అభినందించి పతకాలు అందజేశారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# చిన్న కంబలూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**రుద్రవరం జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో వ్యవసాయాధికారి జి సుమతి ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నకంబలూరు గ్రామంలో గల మల్లెపోగు లింగమ్మ అను రైతు పొలం లో వేర్లు ముంచే ప్రక్రియ ద్వారా 25 సెంట్ల నారుమడి లో 5 సెంటీమీటర్ ల నీరు నిలువ ఉంచి 2 కేజీల సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ ను మడిలోనే కలిపి అందులో నారును 30 నిమిషాల పాటు ముంచి నాటుకోవడం వలన వరి లో వచ్చే అగ్గి తెగులు మరియు ఆకు ఎండు తెగులు ను ప్రథమ దశలోనే నివారించవచ్చని రైతులకు అర్థమయ్యేలా ప్రయోగపూర్వకంగా చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, ఫహీమా తబస్సుమ్,గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సుమారు 600 మందితో తిరుమల పాదయాత్ర



**జనవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిటిడి కల్యాణ మండపం నుండి తిరుమలకు 5 సారి ఏర్పాటు చేసిన పాదయాత్రను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ వంగల నారాయణరెడ్డి ఆగస్తీశ్వర స్వామి దేవాలయం చైర్మన్ దాదాపు 650 మందిని ప్రొద్దుటూరు నుండి తిరుమలకు అన్ని సౌకర్యాలతో పాదయాత్ర గా తీసుకుని వెళ్ళి, దర్శన భాగ్యం కల్పించడం ప్రశంసనీయమన్నారు.తనకు, తన కుటుంబానికి దేవదేవుని ఆశీస్సులు వుండాలని ఆకాంక్షించారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ భక్తి భావంతో శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి నిర్వహించే పాదయాత్ర ద్వారా ప్రతి సంవత్సరం భక్తి భావంతో ప్రజలు దేవదేవుని దర్శనం చేసుకోవడం ఆనందకరమన్నారు. అనంతరం ప్రొద్దుటూరు టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ దైవానుగ్రహం వున్న వారికే తిరుమలేశుని దర్శన భాగ్యం కలుగుతుందని, 5 సార్లు శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తిరుమలకు పాదయాత్ర జరిగి ఎంతో మంది దర్శనం చేసుకునే అవకాశం కల్పించడం ప్రశంసనీయమన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు వంగల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ పాదయాత్ర ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతోందని, ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశానని వివరించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, జిలానీ, కొత్తపల్లి సర్పంచ్ కొని రెడ్డి శివచంద్రా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, రాజుపాలెం మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర రెడ్డి, నాయకులు నంద్యాల ఆనంద భార్గవ రెడ్డి, నంద్యాల హరినాథ ొండ్డి, ఇ. వి. సుదాకర్ రెడ్డి, గంజికుంట ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, శ్రీ వారి భక్తులు పాల్గొన్నారు.

# లాలా లజపతిరాయ్ జయంతి పురస్కారాలు




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 28 :**పంజాబ్ కేసరి లాల లజపతిరాయ్ జయంతిని పురస్కరిం చుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వ ర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్లో కరస్పాండెంట్ ఎన్ శివకుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు లాలాజపతి రాయ్ చిత్రపటానికి పూలమల్ల అర్పించి జోహార్ జోహార్ లాలాజపతిరాయ్ భారత్ మాతాకీ జై వందేమాతరం జయహో భారత్ అంటూ నినాదాలతో దేశభక్తితో ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ లాలాలజపతిరాయ్ గొప్ప విద్యావేత్తగా న్యాయవాదిగా గొప్ప మేధావిగా రచయితగా సమాజసేవకుడిగా రాజకీయ నాయకుడిగా కార్మిక ఉద్యమ నాయకుడిగా స్వదేశీ ఉద్యమ నేతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా భారతీయుల గుండెలలో చిరస్మనీయుడుగా నిలిచిపోయాడు భారత స్వాతంత్ర పోరాటంలో లాల్ బాల్ బాల్ అతివాద త్రయం లో ఒకటిగా విశిష్ట స్థానం పొందిన గొప్ప దేశభక్తుడు త్యాగధనుడు ధైర్యశాలి ఎన్నో విద్యాసంస్థలను ఆసుపత్రులను స్థాపించిన సమాజ సేవకుడు పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్థాపించిన మార్గదర్శి లాలాలజపతిరాయ్ 1928 అక్టోబర్ 30వ తేదీన లాహోర్ లో సైమన్ కమిషన్ కు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా శాంతియుతంగా ఏసన్న చేస్తుండగా బ్రిటిష్ పోలీసులు జరిపిన లాఠీచార్జిలో గాయపడ్డాడు. నాకు తగిలిన బ్రిటిష్ పోలీసుల లాటి దెబ్బలు భారతదేశంలోని బ్రిటిష్ పాలన యొక్క శవపేటికకు చెప్పడం జరిగింది. నేను మరణించ వచ్చు కానీ నా నుండి వెలవడే ప్రతి నెత్తురు చుక్కల నుండి లక్షలాది స్వాతంత్ర సమరయోధులు ఉద్భవిస్తారని తెలపడం జరిగింది చివరికి లాటిల దెబ్బల వలన 1928 నవంబర్ 17న మరణించడం జరిగింది వారి త్యాగం వారి పోరాట ప్రతిమ ధైర్యం వారి రచనలు స్వాతంత్ర పోరాటంలో చైతన్య స్ఫూర్తిని నింపాయి కరస్పాండెంట్ ఎన్ శివకుమార్ మాట్లాడుతూ నేటి మన స్వేచ్ఛకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే వారి జయంతులు జరుపుకొని వారిని స్మరించుకోవడం కనీస ధర్మం అని విద్యార్థులకు తెలిపారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం




**జనవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఈనెల 29 గురువారం స్థానిక మునిసిపల్ కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ నందు సాధారణ సమావేశం నిర్వహిస్తున్నామని మునిసిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజెండా లోని 25 అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని వివరించారు. కావున కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని సూచించారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం



**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 28 :** చాగలమర్రి మండలంలోని చాగలమర్రి గ్రామంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రంగ నేతాజీ గారు మొక్క జొన్న పంటలో అధిక రసాయనిక ఎరువుల వాడకం వాటి వల్ల పంటకు కలిగే దుష్ప్రభావాలు గురించి వివరించడం జరిగింది. అధిక రసాయనిక ఎరువులు మాత్రమే వాడకుండా సమగ్ర ఎరువుల యాజమాన్యం ద్వారానే నేల ఆరోగ్యం బాగుంటుందని తత్ఫలితంగా మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. అదే విధంగా అధిక ఎరువుల వాడకం వలన చీడ పీడల ఉధృతి ఎక్కువగా ఉంటుందని మరియు తేలికపాటి గాలులకు సైతం పంట నేల వాలే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పొటాష్ ఎరువులు వాడకం వలన మొక్కకు రోగనిరోధక శక్తిని పెంపొందించవచ్చునని తెలిపారు. అదే విధంగా రైతులు పంట సాగులో మెళకువలు తెలుసుకునేందుకు ప్రభుత్వం ఎ.పి.ఎ.ఐ.ఎం.ఎస్ అనే అప్లికేషన్ రూపొందించిందని స్మార్ట్ ఫోన్లు ఉన్న రైతులందరూ అప్లికేషన్ ద్వారా సమాచారం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న హెచ్ఎం నాగమణిని సన్మానించిన కోటపాడు గ్రామస్తులు.



**శిరివెళ్ళ జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ళ మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో మండల ఆదర్శప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలుగా పనిచేస్తున్న నాగమణి ని 77వ రిపబ్లిక్ డే సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు . అవార్డు గ్రహీతను కోటపాడు గ్రామంలోని శివ గౌరీ గణేష్ కమిటీ సుధా రవణమ్మ, కల్లూరి లక్ష్మీదేవి మరియు కమిటీ సభ్యులందరూ కలిసి సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో శ్రీనివాసులు, బాల పుల్లారెడ్డి, వెంకటరమణ, చిన్న బాబు, బాదుల్లా, పృద్వి కుమార్ రెడ్డి మరియు ఉపా ధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలు రైతన్నకు వరాలు సొసైటీ చైర్మన్ కొండమడుగుల



**శిరివెళ్ళ జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ సుధాకర్ అధ్యక్షతన పశువైద్యాధికారి శ్రీనివాసులు పశుఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శిరివెళ్ల సహకార సంఘ సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గేదెలు ఆవులు జీవాలు ఇతర మూగజీవాలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా కొండమడుగుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గతంలో పాడి పరిశ్రమకు పెట్టింది పేరైనటువంటి వీరారెడ్డి పల్లె ఇతర గ్రామాలు ఉండేవని నేడు పశుపోషకులు తక్కువై పాడి పరిశ్రమ భారంగా భావించారని అయితే ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాధునిక యంత్రాలు ప్రవేశించడం పచ్చగడ్డి అందుబాటులో ఉండడం వల్ల తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ గారి పాలనలో తిరిగి పాడి పరిశ్రమ పుంజుకుంటున్నదనికొండమడుగుల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పాడి ఉన్న ఇంట సిరుల పంట కవ్వమాడిన ఇంట కరువే ఉండదంట అన్న సూక్తుల ఆధారంగా పాడి పరిశ్రమ విరాజిల్లినట్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రైతులు ప్రముఖులు పాల్గొన్నారు.

# PPP మోడల్‌తో మెడికల్ విద్య పేదలకు దూరం చేయొద్దు:AISA




**గోపవరం జనవరి 28 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (AISA) ఆధ్వర్యంలో విద్యార్థుల సదస్సు జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్ అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ూ×ూా రాష్ట్ర ఇంచార్జి వేమన, రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, పార్టీ జిల్లా కార్యదర్శి ఓబయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి వ్యతిరేక విధానాలపై తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ూ×ూా రాష్ట్ర ఇంచార్జి వేమన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చీజూ--2020 అనేది విద్యను కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టే విధానమని విమర్శించారు. చీజూ--2020 కొనసాగింపుగానే ఎదీూా బిల్లును తీసుకువచ్చి, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిని హరించడమే కాకుండా, ప్రజాస్వామ్యపరమైన విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు.ముఖ్యంగా UGC, NCTE. AICTE రాజ్యాంగ బద్ధమైన సంస్థలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసే దాని స్థానంలో హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీసుకోంచి విద్యా వ్యస్థను పూర్తిగా కేంద్రం చేతిలో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తోందని, విద్యను హక్కుగా కాకుండా వ్యాపారంగా మార్చే ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.ూ×ూా రాష్ట్ర కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ౹౹౹ా (పబ్లిక్--ప్రైవేట్ పార్ట్? నర్?షిప్) మోడల్ వల్ల మెడికల్ విద్య పూర్తిగా సామాన్య విద్యార్థులకు అందని స్థితికి చేరుతోందని అన్నారు. ఫీజుల పెంపు, ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులపై తీవ్రమైన భారం పడుతోందని, దీని ఫలితంగా పేదలకు వైద్యం కూడా దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విద్యార్థి వ్యతిరేక విధానాలపై రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మించాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు.పార్టీ జిల్లా కార్యదర్శి ఓబయ్య మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం తమ వ్యక్తిగత సమస్యలకే పరిమితం కాకుండా, సమాజ భవిష్యత్తును నిర్ణయించే విద్యా విధానాలపై పోరాడాల్సిన బాధ్యత తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యార్థి వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు.ఈ సదస్సు ద్వారా చీజూ--2020, ఎదీూా బిల్,౹౹౹ా మోడల్ వంటి విధానాలపై విద్యార్థుల్లో అవగాహన పెరిగిందని, రాబోయే రోజుల్లో ూ×ూా ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ ఫర్ గర్ల్స్' ప్రారంభం





**చింతూరు జనవరి 28 ప్రజాజ్యోతి :** చింతూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ పి యం ఉష ఆర్థిక సహకారంతో బుధవారం నుండి "సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ ఫర్ గర్ల్స్" ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ట్రైనింగ్ ప్రారంభం సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మహిళల ఆత్మ రక్షణకు పది రోజుల పాటు ఇచ్చే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ట్రైనర్స్ గా ఒంగోలు రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ నుండి లక్ష్మణ్, రాజేష్, చంటి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎమ్.శేఖర్, పి యం ఉష కోఆర్డినేటర్ జి.వెంకట్రావు, డాక్టర్ కె. శకుంతల, జి. హారతి, ఎస్ అప్పనమ్మ, జి. సాయికుమార్, ఎన్. ఆనంద్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన యువత డ్రైవింగ్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

## - ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రాములు నాయక్



**బుట్టాయగూడెం జనవరి28(ప్రజాజ్యోతి):**–కోట రామచంద్రాపురం ఐటిడిఎ పరిధిలోని గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కోసం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రాజెక్ట్ అధికారి కె రాములు నాయక్ తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమం విషయమై బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఐటిడిఎ పిఓ రాములు నాయక్ మాటాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గిరిజన యువతకు వాహనం నడపడం, ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు భద్రతపై సూత్ర బద్ధమైన 45 రోజులు పాటు శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు అర్హులవుతారని ఆయన అన్నారు.ఈ శిక్షణకు పోలవరం కుక్కునూరు,వేలేరుపాడు ఆర్ అండ్ ఆర్ మండలాలకు సంబంధించిన ముంపు గ్రామాలకు చెందిన 18 నుంచి 35 సంవత్సరాల వయసుగల గిరిజన యువత అర్హులని ఆయన తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు తమ కుల ధ్రువీకరణ పత్రం,ఆధార కార్డు,విద్యార్హత సర్టిఫికెట్, నివాస ధ్రువీకరణ పత్రం, రెండు ఫాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తదితర అవసరమైన పత్రాలతో 2026 ఫిబ్రవరి 5వ తేదీ లోపు ఐటిడిఎ, వైటిసి కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ధరఖాస్తులు పరిశీలించిన అనంతరం అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి శిక్షణ ప్రారంభించబడుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని గిరిజన యువకులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్టు అధికారి కె రాములు నాయక్ కోరారు.మరిన్ని వివరాలకు చరవాణి 9490285277 నెంబర్ ను సంప్రదించవచ్చని అన్నారు.

# పేదల పాలిటి పెన్నిధి సీఎం సహాయ నిధి

- తక్షణ క్షణాల్లో స్పందించిన ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్
- అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి రూ. 2.45 లక్షల వైద్య సహాయం
- బాధిత కుటుంబానికి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్ అందజేసిన ఎమ్మెల్యే సతీమణి కూన ప్రమీల



**ఆమదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్ :**కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ సతీమణి ,పొందూరు మండల మాజీ ఎంపిపీ కూన ప్రమీల అన్నారు. పి.ఎం కాలనీ లో నివాసం ఉంటున్న కూర్మపు రవి శంకర్ కుటుంబ సభ్యులు అనారోగ్యం నిమిత్తం హైదరాబాద్ లో నిమ్స్ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స పొం దుతున్నారు. వైద్య ఖర్చులకు ఆర్థిక స్థోమత సరిపోకపోవడంతో ఆ కుటుంబం ఎమ్మెల్యే రవికుమార్ ను ఆశ్రయించారు. దీంతో ఆయన తక్షణ క్షణాల్లో స్పందించి సీఎం సహాయ నిధి మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఎమ్మెల్యే సతీమణి కూన ప్రమీల రూ. 2,45,000 సి. ఎం.ఆర్.ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్షణాల్లోనే స్పందించి చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రవి కుమార్ అండగా నిలిచారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ఎంతోమంది కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందించడం జరిగిందన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ ,ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే ఈ తరహా నాయకత్వమే ప్రజాస్వామ్యానికి నిజమైన బలమని పేర్కొన్నారు. మిగతా నాయకుల లా సహాయం అనేది మాటలకే పరిమితం కాకుండా తన చర్యల ద్వారా మానవత్వాన్ని చూపుతూ ,పేదల పాలిట నిజమైన ఆశాకిరణంగా ఎమ్మెల్యే రవి కుమార్ నిలుస్తున్నారని ఈ సందర్భంగా ఆయనకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

# సమ్మె నోటీస్ అందజేస్తున్న కార్మిక సంఘ నాయకులు



**ఆళ్లగడ్డ జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ జాతీయ అనుబంధ సంఘాల నాయకుల ఆదేశాల మేరకు సార్వత్రిక సమ్మె ఫిబ్రవరి 12న నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె నోటీసును ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు నిరసనగా , 4 లేబర్ కోడ్స్ వేగవంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మెకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. వివిధ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న వారు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమ్మె నోటీస్ కార్యక్రమంలో ఇందుమతి, మహబూబ్ బి, రెహనా, ఓబులమ్మ, పద్మావతి, కళావతి, నాగమణి, స్వర్ణలత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రేపు వెటర్నరీ కాలేజ్ లో కిసాన్ మేళా

**జనవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొద్దుటూరులోని పశువైద్య కళాశాలలో ఈ నెల 30న హైదరాబాద్ ఐసిఏఆర్ నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ స్పాన్సర్?షిప్?తో కిసాన్ మేళాను నిర్వహిస్తుందని కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాస కుమార్, కన్వీనర్, కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ కె. రాజ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర పశువైద్య కళాశాల వైస్ ఛాన్సిలర్ జె.వి. రమణ, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, వెంకటేశ్వర పశువైద్య కళాశాల డైరెక్టర్ ఆఫ్ ఎక్స్ టెన్షన్ ప్రొఫెసర్ శోభామణి, గెస్ట్ ఆఫ్ హానర్ హైదరాబాద్ ఐసిఏఆర్ నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ బసవ రెడ్డి, ఉటుకూరు ప్రిన్సిపాల్ సైంటిస్ట్ ప్రభాకర్ రెడ్డి, కడప జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ అండ్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి, జిల్లా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా డ్వామా పిడి ఆదిశేష రెడ్డి, జిల్లా ఏపి ఎంఐపి పిడి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి సతీష్, జిల్లా సెరీ కల్చర్ అధికారి రామశివ దీక్షిత్ హాజరవుతారని వివరించారు. పశుపోషకులు, రైతులు పాల్గొని ఈ కిసాన్ మేళాలో పశువుల మేత, సమతుల్య ఆహారం, ఆధునిక యాజమాన్య పద్ధతులపై నిపుణుల ప్రసంగాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రత్తిపాడు మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన ముద్రగడ



**కాకినాడ జిల్లా జనవరి 28 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ):** ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని బుధవారం పలు గ్రామాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు.ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామానికి చెందిన చెరుకు వెంకటరావు ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన బి రాజారావు భార్య ఇటీవల మృతి చెందారు.వారి నివాసానికి వెళ్లి రాజారావు కుటుంబ సభ్యులు పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన పెట్ల కొండబాబు తల్లి ఇటీవల మృతి చెందారు.అదే గ్రామానికి చెందిన యజ్జు రాజు తండ్రి రామారావు ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపం తెలియజేశారు. శరభవరం గ్రామానికి చెందిన పోకల సత్తిబాబు తండ్రి తమ్మారావు ఇటీవల మృతి చెందారు.గజ్జెనపూడి గ్రామానికి చెందిన సారిపల్లి చిట్టిబాబు ఇటీవల మృతి చెందారు.అదే గ్రామానికి చెందిన నామాల బూరయ్య భార్య సూర్యకాంతం ఇటీవల మృతి చెందారు.చింతలూరు గ్రామానికి చెందిన దేశిరెడ్డి నూకరాజు తండ్రి రామచంద్రరావు ఇటీవల మృతిచెందారు.విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు ఆయా గ్రామాల్లో పర్యటించి ఆయా కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు తమ తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.గజ్జెనపూడి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త అనకాపల్లి నూకరాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు నూకరాజును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన నామాల సతీష్ కిడ్నీ ఇన్ఫెక్షన్ తో ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు సతీష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి బులి రామకృష్ణ (నాని),పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

# సి.పి.ఎం,పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలి!..

## సి.పి.ఎం,పార్టీ నాయకులు కథల సతీష్ రెడ్డి!..



**వి.ఆర్.పురం,జనవరి28(ప్రజాజ్యోతి) :** ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ సి.పి.ఎం,పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కథల సతీష్ రెడ్డి,కోరారు.బుధవారం సీనియర్ నాయకులు సి.పి.ఎం,పార్టీ, మండల కమిటీ నాయకులు పంకు సత్తిబాబు, అధ్యక్షుతన ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కొత్త ఓటర్ల నమోదు,పార్టీ సభ్యత్వం తదితర అంశాలపై చర్చించామన్నారు.రాబోవు రోజుల్లో ప్రజా సమస్యలపై ఉద్యమాలు,స్థానిక సమస్యలు వాటి పరిస్కారం,అనేఅంశాలపై క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు.కొత్త పెన్షన్లు,తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ కార్యకర్త విధిగా సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు.యువత పోరాడే పార్టీలవైపు నడవాలని పిలుపునిచ్చారు.ఈ ముఖ్యకార్యకర్తలు సమావేశంలో స్థానిక సి.పి.ఎం,పార్టీ సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# పెద్దకడబూరు: ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికైన ధనుంజయ



**పెద్దకడబూరు జనవరి 28 ( ప్రజా జ్యోతి ):** పెద్దకడబూరుకు చెందిన సాలె ధనుంజయ గ్రూప్–2 ఫలితాల్లో ప్రతిభ చాటి జోన్–4 ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈయన తల్లిదండ్రులు తహశీల్దార్ కార్యాలయం వద్ద చిన్న చిల్లర కొట్టు నడుపుతూ కుమారుడిని బీటెక్ వరకు చదివించారు. అమ్మానాన్నల కష్టాన్ని గుర్తించిన ధనుంజయ పట్టుదలతో చదివి ఈ విజయం సాధించారు. సామాన్య కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయనను స్థానికులు అభినందించారు.

# పని (పస) లేని మాజీ ఎమ్మెల్యే!




**జనవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి మీడియాలో కనిపించాలనే తపనతో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పై పనిలేని పసలేని ఆరోపణ చేస్తూ ఇంకా నేను ఉన్నాను అని ప్రజలు గుర్తించాలని ఆరాటం చూస్తుంటే ...నియోజక వర్గంలో ప్రజలు నవ్వుకుంటున్నారని జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చేసిన అవినీతి పనులు , భూ కబ్జాలు తన వయసు రీత్యా మతిమరుపు వల్ల గుర్తు లేనట్లు మాట్లాడుతుంటే ప్రజలు, నష్టపోయిన రైతులు తీవ్రంగా ఖండిస్తున్నారు అన్నారు.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ లాగా నియోజక వర్గంలో నీ జీవితకాలం లో ఎప్పుడైనా పనులు చేసావా ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నియోజక వర్గంలో అన్ని మండలాల్లో కూడా కూటమి ప్రభుత్వం బ్రహ్మాండం గా పనులు చేస్తూ గొప్పగా ముందుకు వెళ్తుంటే....ఇంకా మండలాల్లో నాయకుల మధ్య కులాల మధ్య, వర్గాల మధ్య విభేదాలు సృష్టించాలని చూస్తున్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన దువ్వూరు నాయకులు మాజీ సైనికులు ఆంద్రోతు రామచంద్రుడు అకాలమరణం తమకు తీరని లోటు అని, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్రమంలో జనసేన నాయకులు గోపాల్, హరి, జయరాం, శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథం పనితీరును పరిశీలించిన - ఎంపీడీఓ సుబ్బారెడ్డి



**దువ్వూరు, జనవరి 28 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామ పంచాయతీలో స్వచ్ఛ రథం పనితీరును బుధవారం ఎంపీడీఓ సుబ్బారెడ్డి పరిశీలించారు.స్థానికులు తీసుకోచ్చిన వ్యర్థాలను సరైన ధర నిర్ణయిస్తున్నారో లేదో,సరిగ్గా నిత్యవసర సరుకులు అందిస్తున్నారో లేదో అని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పద్మజ,మహేశ్వరీ మరియు స్వచ్ఛ రథం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక ఉచితమే మరి ర్యాంపులు ఎందుకో....



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,జనవరి 28 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పెద్ద కష్టాన్ని తీర్చింది. ప్రతీ పేదవాడు కూడా ఇసుక తెచ్చుకునే విధంగా ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టింది.అక్రమ ఇసుక రవాణా లేకుండా ఉచితం చేసే సరికి ఎవరికి వారికి అందుబాటులో కు వచ్చింది.ఇక వ్యాపారానికి మాత్రం ఛాన్స్ లేకుండా పోయింది.అందులో మునిగి తేలే వ్యాపారులకు మాత్రం మోజు పోలేదు.ఏజెన్సీ ప్రాంతమైన కుక్కునూరు మండలం పై కొందరి నాన్ లోకల్ వ్యక్తుల కన్ను పడింది.ఇక్కడ గిరిజనులను సొసైటీల పేరుతో ముందు వరుసలో పెట్టి వ్యాపారం సాగించటానికి ఫిక్స్ అయినట్టు సమాచారం.ఇదే క్రమంలో దాచారం గోదావరి రేవు పై కన్ను పడింది.పడిందే అదును ఏకంగా గుట్టలను తవ్వి మట్టితో రహదారి కూడా వేశారు.అయితే కుక్కునూరు మండల ప్రజలు మాత్రం ఎవరికి వారు ఫ్రీ ఇసుక తెచ్చుకుంటున్నారు.కానీ,జీలుగు మిల్లు,చింతలపూడి,టి నర్సాపురం,కొయ్యల గూడెం మండలాలు చుట్టుపక్కల ఉన్నా,రవాణా ఖర్చులు పెను భారంగా మారనున్నాయి.కానీ, కుక్కునూరు మండలం చుట్టూ తెలంగాణ బోర్డర్ ఉంది.తెలంగాణ లో అమ్మడానికి అవకాశాలే లేవు. మరి ఆగమేఘాల మీద రెడీ అయిన ర్యాంపులు ఎక్కడ అమ్మకాలు జరుపుతారనేది చూడాలి.

## రాచపల్లి శ్రీ అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకున్న కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ తల్లి రత్నకుమారి



**కాకినాడ జిల్లా జనవరి 28(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలోని శ్రీ అపీత కుచాంబ సమేత శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారి దేవస్థానానికి కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాతృమూర్తి తంగెళ్ల రత్నకుమారి కుటుంబ సభ్యులతో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి జనసేన పార్టీ ప్రత్తిపాడు మండల అధ్యక్షులు రామకుర్తి కామేష్ ఘన స్వాగతం పలికారు.రామకుర్తి కామేష్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అర్హులైన పేదలకు నివాస స్థలాలు కేటాయించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

### సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి ఈ శ్రీనివాసులు



**రాయచోటి జనవరి 28 ప్రజా జ్యోతి :** రాయచోటి మునిసిపాలిటీ పరిధిలో నివసిస్తున్న వేలాది మంది పేద, నిరుపేద కుటుంబాలు ఇప్పటికీ నివాస స్థలాలు లేక అద్దె ఇళ్లలో, గుడిసెల్లో, అనిశ్చిత పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు, బుధ వారం సిపిఐ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు అనంతరం తాసిల్దార్ నరసింహాకుమార్ కు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా, హామీలు ఇచ్చినా, అర్హులైన పేదలకు నివాస స్థలాల పంపిణీ మాత్రం నేటికీ పూర్తి స్థాయిలో అమలుకాలేదు. ఇది అత్యంత దురదృష్టకరం.ఇదే సమయంలో రాయచోటి పరిధిలో విలువైన ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువలు అనేక చోట్ల అక్రమ కబ్జాలకు గురవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ప్రజల సామూహిక ఆస్తులు కొందరి స్వార్థానికి బలవుతున్నాయి. ఇది చట్ట విరుద్ధమే కాక ప్రజా ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగించే విషయం.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)గా మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాము:రాయచోటి మునిసిపాలిటీ పరిధిలోని అర్హులైన పేదలందరికీ వెంటనే నివాస స్థలాలు గుర్తించి మంజూరు చేయాలి.నివాస స్థలాల పంపిణీలో అవినీతి, మధ్యవర్తిత్వం లేకుండా పారదర్శకత పాటించాలి.ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువలు, వాగులు తదితర ప్రజా ఆస్తులపై జరిగిన అక్రమ కబ్జాలను వెంటనే తొలగించాలి. ప్రభుత్వం స్వాధీనం అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ప్రభుత్వ భూములలో జెండాలు పాతి ప్రతి కుటుంబానికి రెండు సెంట్లు భూమిని పంపిణీ చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బత్తల వెంకటరమణ, సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కొమ్ము ఓబులేసు, కత్తి సురేంద్ర, మహిళలు పాల్గొన్నారు

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో 37వ జాతీయ భద్రతా మాసోత్సవాల నిర్వహణ






**రాయచోటి జనవరి 28 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వ ర్యంలో బుధవారం నాడు 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల భాగంగా రహదారి భద్రత ప్రచారం అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయచోటి పరిధి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె. అనిల్ కుమార్ విశిష్ట అతిథిగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.అజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణం విలువైనదని కావున ద్విచక్ర వాహనం పై పరిమిత సంఖ్యలో ప్రయాణిస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, ప్రయాణ సమయంలో సెల్ ఫోన్లో సంభాషించకుండా వాహనాలను నడపాలని సూచించారు. మద్యం మరియు డ్రగ్స్ సేవించి వాహనాలను అధిక వేగంతో నడపరాదని, పరిమితికి మించి వాహనాలలో ప్రయాణించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ మాట్లాడుతూ వాహనాలను ప్రయాణిస్తున్నప్పుడు రహదారి భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలకు గురైన వ్యక్తులను సరైన సమయంలో బాధితులను ఆసుపత్రికి చేర్చాలని, దీనివలన సాక్షులకు ఎటువంటి ఇబ్బంది ఉండనట్లుగా చట్టంలో మార్పులు చేశారని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ రూల్స్ ను పాటించి క్షేమంగా గమ్యస్థానాలను చేరాలని అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి వెంకటరమణ మాట్లాడుతూ దేశంలో యువత అధికంగా ద్విచక్ర వాహనాల ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడం మరియు పాక్షిక లేక పూర్తిగా అంగవైకల్యం పొంది తల్లిదండ్రులకు ఆర్థిక మరియు మానసిక ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని హితవు చెప్పారు. ఈ సందర్భంగా అతిథులను కళాశాల యజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో , రాయచోటి పట్టణ ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది, కళాశాల విభాగాధిపతులు డాక్టర్ కె.ఇంతియాజ్, డాక్టర్ ఎన్. నాగేంద్ర, డాక్టర్ ఏ. నరేష్ ,పి.సుభాన్, పి శ్రావణ్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ పృథ్వీ కుమార్, అధ్యాపకులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### పాఠశాలలకు ఉపాధ్యాయులు రారు. జండా పండుగలు జరగవు. చదువులు ఉండవు.

# విద్యాశాఖ అధికారులుపట్టించుకోరు.

### ఇది అనంతగిరి మండల విద్యా వ్యవస్థ పనితీరు.

### ప్రజా ప్రతినిధులు. ప్రజలు. విద్యార్థి.విద్యార్థిని తల్లిదండ్రులు మేలుకొని గ్రహించాలి.

### విద్యావ్యవస్థ బాగుకోసం విద్యార్థి సంఘాల నాయకులు పోరాటం. ఆరోపణ.



**అనంతగిరి మండలం. 28. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్. శంకర్. :** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలంలో 24. గ్రామపంచాయతీ పరిధి వివిధ గిరిజన గ్రామాలలో 175. ప్రాథమిక ఎలిమెంటరీ పాఠశాలలు ఉండగా 290. మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఇంతమంది ఉపాధ్యాయులు ఇన్ని పాఠశాలలుఉన్నప్పటికీ విద్యా వ్యవస్థ సక్రమమైన పద్ధతిలో లేదని పూర్తిగా విద్యావ్యవస్థ కుంటుపడిందని విద్యాసంఘాల నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుండి పది రూపాయలు జీతభత్యాలు పొంది. గిరిజనవిద్యార్థిని.విద్యార్థుల విద్యాబుద్ధులు నేర్పవలసిన కొంతమంది ఉపాధ్యాయులు తరచూ విధులకు ఎగనామం పెట్టడమే కాకుండా జెండా పండుగలు ఆయా పాఠశాలల్లో నిర్వహించకపోవడం ఎంత ఘోరమైన విషయొమో ప్రజా ప్రతినిధులు ప్రజలు. పిల్లల తల్లిదండ్రులు విద్య వ్యవస్థ పై దృష్టి పెట్టి ఆలోచించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యార్థి సంఘం నాయకులుచంటి. మాధవరావు. బాబ్జి. స్వామి ఆరోపించారు. కొందరు ఉపాధ్యాయులు పాఠశాలలకు రారు. జెండా పండుగలు జలపారు.చదువులు చెప్పారు. ఇది అనంతగిరి మండల విద్యావ్యవస్థ పరిస్థితి.

ఉదాహరణకు పెదకోట పంచాయితీ. చింతలపాలెం గ్రామ పాఠశాలలో జనవరి 26. న గ్రామస్తులే జాతీయ జెండా ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఉపాధ్యాయులు ఏ లోకంలో ఉన్నారో ఒక్కసారి అర్థం చేసుకోండి జనులారా మన అనంతగిరి మండల ఉపాధ్యాయుల పరిస్థితి. మనం బాగుండాలి మన పిల్లలు. బాగుండాలి. మన మండలం బాగుండాలి.విద్యా వ్యవస్థబాగుండాలని నినాదముతో విద్యార్థి సంఘాల నాయకులు పోరాడుతుంటే. మండల విద్యాశాఖ అధికారులు ఎగనామం పెడుతున్న ఉపాధ్యాయులకు కొమ్ముకాస్తూ విద్య కుతుట్లు పొడుస్తున్నారని యువ గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు చంటి తీవ్రంగా ఆరోపించారు. కొందరు ఉపాధ్యాయుల పనితీరుపై ఫిర్యాదులు చేసిన ఇంతవరకు చర్యలు లేవని చర్యలు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా విద్య నడుస్తుందని మండల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం.అశ్రద్ధ పర్యవేక్షణ లోపం తదితర కారణాల వలన విద్య భ్రష్టు పట్టుపోయిందని సంఘము నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

## వైసీపీ రంగయ్యకు ఫైర్ కౌంటర్ ఇచ్చిన టీడీపీ నాయకులు.

### అభివృద్ధిపై ఓపెన్ చాలెంజ్ చేస్తున్న,స్వీకరించే దమ్ముందా..

### వైసీపీ నేతలపై గోళ్ళ వెంకటేశులు ఫైర్.

### టీడీపీ ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేక,వైసీపీ నాయకులు అవకచవకలు పేలుస్తున్నారు.వాల్మీకి డైరెక్టర్ వైపీ.రమేష్.

### పదవి పొందేందుకు ఒకరు,ఇంఛార్జి పదవి నిలుపుకునేందుకు మరొకరి ప్రయత్నం.పాలబండ్ల శ్రీరాములు.

### నాడు బీటీపీకి నిధులు ఇవ్వకుండా కాంట్రాక్టర్ పనిచేయలేదు అనడం విడ్డురంగా ఉంది... ధనుంజయ.

### ఇంచార్జ్ పదవి కాపాడుకునేందుకే జిల్లా ఇంచార్జులను తీసుకువచ్చి అవాకులు పేలుస్తున్నావా రంగయ్య.గోళ్ళ వెంకటేశులు.

### ఎమ్మెల్యే అమిలినేని గురించి అనవసరపు మాటలు మాట్లాడితే కబడ్ధార్ జాగ్రత్త... టీడీపీ నాయకులు.



**కళ్యాణదుర్గం : జనవరి 28,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కార్యాలయం ప్రజావేదిక నందు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్,మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు,టీఆర్ తిప్పేస్వామి,పాలబండ్ల శ్రీరాములు, ధనుంజయ,శివన్న,టీడీపీ మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, నాయకులు రామరాజు,డిష్ మురళి,మారుతి కుమార్,క్లస్టర్ ఇంచార్జ్ మురళి తదితరులు మీడియా సమావేశం నిర్వహించారు.కళ్యాణదుర్గం నియోజకవర్గంలో గత ఐదేళ్లలో దందాలు,అక్రమ వసూళ్లు,ఇసుక దందా,అక్రమ కేసులతో అందరిని భయభ్రాంతులకు గురించి చేసారే తప్ప ఎక్కడా కూడా అభివృద్ధి చేయకుండా గడిపారని నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలల కాలంలోనే కళ్యాణదుర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే చూడలేక వైసీపీ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని,అందులో అభివృద్ధి చేస్తున్న మా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారిపై అనవసర విమర్శలు చేస్తే కబడ్దార్ జాగ్రత్త అంటూ హెచ్చరించిన టీడీపీ నాయకులు.ఈ సందర్భంగా గోళ్ళ వెంకటేషులు మాట్లాడుతూ, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బీటీపీ కాలువ పనులు జరుగుతున్నది మీకు కన్పించడం లేదా రంగయ్యా,మా ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడమే మీ వైసీపీ నాయకుల పనిగా మారింది.పనులు జరగడం లేదు కాలువ వెంట పాదయాత్ర చేస్తాను అన్నావ్,చెరువులకు నీళ్లు రాకపోతే చెరువులో నిద్రపోతాను అన్నావ్ కదా మరి ఎక్కడ నిద్రపోతున్నావ్ రంగయ్యా.ఇక్కడ ఒకే పార్టీ అది తెలుగుదేశం పార్టీ ఒకే అభ్యర్థి అది మా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాత్రమేనని,హెచ్చరించారు.అదే విధంగా గాజుల శ్రీరాములు మాట్లాడుతూ ఇంచార్జ్ పదవి కాపాడుకునేందుకే ఇక్కడ నాయకులు రారు అని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయ కర్తలను తీసుకువచ్చి ఇక్కడ మాట్లాడిస్తున్నావ్,రాయలసీమ ఎత్తిపోతల పథకం మీ మాజీ ముఖ్యమంత్రి జగన్ తెలివి తక్కువ వల్లే గ్రీన్ ట్రిబ్యునల్ వారు ఆపింది అని తెలుసుకోండి,రైల్వే లైన్ మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అయితే నాడు ప్రారంభించింది తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో అంతే కానీ రైల్వే లైన్ కు వైసీపీకి ఏమిటి సంబంధం అయ్యా రంగయ్య,ఇక హంద్రీనీవ్ పథకం ప్రారంభించింది మా మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీఆర్ గారు,మీ ప్రభుత్వంలో మీరు ఎంపీగా,ఉషాశ్రీ చరణ్ మంత్రిగ ఉండగానే బీటీపీ పనులు ఆపేసింది మరి ఆనాడు ఎందుకు మీ నాయకున్ని అడగలేదు తిరిగి పనులు ప్రారంభించమని,ఉషాశ్రీ చరణ్ ఉన్నంత కాలం కళ్యాణదుర్గం వైపు తిరిగి చూసే ధైర్యం కూడా చేయలేని మీరా నేడు మా ఎమ్మెల్యే గురించి మాట్లాడేది అని మండిపడ్డారు. కుందిర్పి ధనుంజయ మాట్లాడుతూ,వైసీపీ నాయకుడు రాజశేఖర్ అనే వ్యక్తి మొన్న బీటీపీ కాలువ పరిశీలన సమావేశంలో వైసీపీ ప్రభుత్వంలో కనీసం కొంతైనా చేస్తారు అనుకున్నాం కానీ చేయలేదు,కానీ నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు నేడు చెపుదుతున్న అభివృద్ధి,కాలువ పనుల్లో వేగం చూస్తే నిజంగా మేము వైసీపీకి ఎందుకు ఓటు వేసాము అని బాధపడుతున్నామని చెప్పడం చూస్తే తెలుస్తోంది అభివృద్ధి అంటే ఎలా ఉంటుందని వివరించారు.మరియు రామరాజు మాట్లాడుతూ,ఒకరు మాట్లాడకపోతే ఇంచార్జ్ పదవి పోతుందని రంగయ్య, ఇంకొకరు గట్టిగా మాట్లాడి మెప్పిస్తేనే ఇంచార్జి పదవి వస్తుందని ఉమా మహేశ్వర నాయుడు తీరు ఉందని ఏద్దేవా చేశారు.విప్ కాలువ శ్రీనివాసులు,ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఇద్దరు కలసి పనిచేసి 114 చెరువులకు,బీటీపీకి కృష్ణా జలాలు తీసుకువచ్చి కళ్యాణదుర్గం,రాయదుర్గం ఆయకట్టుకు నీళ్లు ఇవ్వడం కోసం.పనిచేస్తున్నారు అలాంటి వారికి రైతులు,పార్టీ నాయకులు సన్మానం చేయడంలో తప్పేముందో చెప్పాలన్నారు.ఉమా మహేశ్వర నాయుడు గారు సర్పంచ్ గా,సింగిల్ విండో అధ్యక్షుడిగా జడ్పీ వైస్ చైర్మన్ గా మీ అమ్మ గారికి,మీకు పదవులు వచ్చాయంటే అది కేవలం చంద్రబాబు నాయుడు చలువ వల్లే అన్న విషయం మరిచిపోవద్దు అంటూ గుర్తు చేశారు.బ్రహ్మసముద్రం మండల టీడీపీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ,2019-2024 వరకు జగన్ ను తిట్టిన వ్యక్తి ఈ రోజు జగన్ భజన చేస్తున్నాడు,అంటే పదవుల కోసం ఎంతకు దిగజారుతారో అర్థం చేసుకోవాలి,తాత,ముత్తాతల కాలం నుంచే సురేంద్రన్న కుటుంబం ఆగర్భ శ్రీమంతులే,మీరు కాదు మీ అధ్యక్షుడు వచ్చి పోటీ చేసినా సురేంద్రన్న 40 వేలకు పైగా ఓట్లతో గెలుస్తారు.వాల్మీకి డైరెక్టర్ వైపీ.రమేష్ మాట్లాడుతూ 2014-2019 వరకు బీటీపీ పథకం తీసుకురావడానికి అప్పటి మంత్రి కాలువ శ్రీనివాసులు గారు అనేక సార్లు ముఖ్యమంత్రిని ఒప్పించి బీటీపీ పనులు మంజూరు చేయించారు.కానీ 2018న గరుడాపురం వద్ద అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి చేతుల మీదుగా భూమి పూజ చేసింది నిజం కాదా,అదే ఏడాది 30 శాతం పనులు చేసింది వాస్తవం కాదా,అని 2019 ఎన్నికల సమయంలో ఇక్కడ ఉషాశ్రీ చరణ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గ్రామాలకు వెళ్ళినప్పుడు బీటీపీ పనులు పూర్తి చేసి నీళ్లు తీసుకువస్తాం అని చెప్పింది నిజం కాదా,మీ ప్రభుత్వంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ బీటీపీ పనులు మంజూరు చేపించుకు వచ్చామని చెప్పి జీఓ కాపీతో కంబదూరు నుంచి కళ్యాణదుర్గం వరకు ర్యాలీగా వచ్చింది అప్పుడు మీరు ఎక్కడికి పోయారు రంగయ్య గారు,అది చూసి అవాకులు చవాకులు పేలిన ఉమామహేశ్వర నాయుడు నేడు మా ఎమ్మెల్యే గారిని తిరిగి భూమి పూజ చేశారు అనడం ఏమిటి కేవలం పనులు పునఃప్రారంభించాము తప్ప ఎక్కడా శిలాఫలకాలు వెయలేదు,జీఓలు చూపడం లేదు కేవలం పనులు మాత్రమే చేస్తున్నాం అది తెలుసుకో రంగులు మార్చే ఊసరవెల్లి నాయకుడా.మీ ప్రభుత్వంలో సురేంద్రన్న కాంట్రాక్టర్ అది నిజమే మీరు నిధులు విడుదల చేసి పనులు చేయకపోతే అడగాల్సింది.చిల్లి గవ్వకూడా విదల్చకుండా ఆపేసారు.నేడు ఎమ్మెల్యేగా వచ్చారు కాబట్టి ఈ ప్రాంత ప్రజల అదృష్టం ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం నిధులు ఇవ్వకున్నా కూడా నేడు పనులు చేపట్టి పనులు జరిగేలా చేస్తున్నారు అంటే అయన చిత్తశుద్ధి అలాంటిది.నాడు పోలవరం ప్రాజెక్ట్ మాదిరే ఇక్కడ కూడ బీటీపీ పనులను వేరే కాంట్రాక్టర్ కు ఇచ్చి ఎందుకు చేయలేదు అంటే అడిగే ధైర్యం మీకు లేకపోయిందా లేక మనకెందుకులే మనం ఎంపీకదా అనుకున్నారా వీటికి మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తున్నాం సమాధానం చెప్పగలరా.మేము చేసిన అభివృద్ధికి మేము చర్చకు సిద్ధం మీరు చేసిన అభివృద్ధి గురించి చర్చకు రాగలరా అంటూ రంగయ్య గారిని సూటిగా ఈ సందర్భంగా మీడియా సమావేశంలో టిడిపి నాయకులు వివరించారు.

## డొంకరాయి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో పండుగ వాతావరణం

### ఆశ్రమ పాఠశాల విద్యార్థులచే ఘన సన్మానం

**మోతుగూడెం,జనవరి 28 (ప్రజాజ్యోతి):** డొంకరాయి గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో గత రెండు రోజులుగా పండుగ వాతావరణం నెలకొంది. గణతంత్ర దినోత్సవ వేడుకలు, పాఠశాల వార్షికోత్సవం, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదేశించడంతో విద్యార్థుల్లో అపార ఆనందం వెల్లివిరిసింది.ప్రధానోపాధ్యాయులు యర్రంరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థుల పట్ల ఎంతో ఆప్యాయతతో అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ఆటలు, పాటలు, నృత్యాలు, స్టెప్పులు, కేరింతలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు తమ సీనియర్ పదో తరగతి విద్యార్థులకు బహుమతులు అందజేసి, కొవ్వొత్తులతో ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.



అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ,డొంకరాయి గ్రామ విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల, పెద్దల పట్ల, తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో మెలుగుతూ చదువులోనూ శ్రద్ధ చూపు తారని అన్నారు. ఇది ఈ ప్రాంత మట్టి సారమని వ్యాఖ్యానించారు. డొంకరాయి ఆశ్రమ పాఠశాల ప్రారంభమైన నాటి నుంచి ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్యతో పాటు పదో తరగతి ఉత్తీర్ణత శాతం కూడా పెరుగుతుండటం ఆనం దకరమని తెలిపారు. ఈ ఏడాది కొత్తగా వచ్చిన ఉపాధ్యా యులతో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాం క్షించారు.ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు నిరంత రం సహకరిస్తున్న ఎంపీటీసీ వెంకటరమణను విద్యార్థులు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ జయలక్ష్మి, మంగంపాడు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలి: జేసీ

**పాలకొల్లు, (ప్రజాజ్యోతి) జనవరి -28:** రీ సర్వేను ప్రభుత్వం నిర్దేశించిన కాలవ్యవధిలో పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. కలెక్టరేట్ లో నుండి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, రీ సర్వే, సుమోటో కాస్ట్ వెరిఫికేషన్, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ అంశాలపై ఆర్డీవోలు, తహసిల్దార్లు, మండల సర్వేయర్లతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2 తేదీ నుండి 9వ తేదీ వరకు 14 గ్రామాలలో 10,777 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేయవలసి ఉందని, ఇప్పటివరకు 5,853 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. మిగిలిన పాస్ పుస్తకాలు కూడా పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాల ముద్రణలో చిన్న తప్పు కూడా దొర్లకొండ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ సమయంలో ప్రతి రైతుతో వ్యక్తిగతంగా మాట్లాడి వివరాలు అన్నీ సంతృప్తికంగా ఉన్నది,లేనిది తెలుసుకోవాలన్నారు. మార్చి నెలలో



పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయు 12 గ్రామాలలో 12,753 ఖాతాలు ఉన్నాయని వాటిని పరిశీలించి, లోపాలను సవరించి మార్చి 2 నుండి 9 వ తేదీ వరకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేయడానికి ఇప్పటి నుండి సమాయత్తం కావాలన్నారు.ఫేజ్ -3 రీ సర్వే గ్రౌండ్ ట్రూథింగ్ ముఖ్య ఘట్టం పూర్తయింది అన్నారు. ఫేజ్ - 4 కు సంబంధించి రీ సర్వే జరుగుతున్న 24 గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన కాలవ్యవధిలో రీ సర్వే పూర్తిచేయాలని మండల, గ్రామ సర్వేయర్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత ఆర్డీవోలు, తహసిల్దారులు ఆయా గ్రామాలలో పర్యటించాలన్నారు. డిప్యూటీ తహసిల్దార్లు ప్రతి రోజు తనిఖీ చేస్తూ అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. ఏమైనా పెద్ద సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఫేజ్-4 సర్వే త్వరితిగతన పూర్తి చేసి రైతుల రికార్డులను అందుబాటులోకి తేవాలని ఆయన ఆదేశించారు. రీ సర్వే కి సంబంధించి ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా సేకరించిన సమాచారం లో 83 శాతం అనుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, ఈ పి టి ఎస్ ఫైల్స్ అప్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ గూగుల్ మీట్లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు దాసిరాజు, ఖతిబ్ కౌసర్ భానో, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధుల కోసం లక్ష్మంపల్లి పాఠశాల విద్యార్ధులకు కొత్త డైనింగ్ ఏరియా ఏర్పాటు.

### ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులే నాకు స్ఫూర్తి...

### ఎంపిపీఎస్ ఉపాధ్యాయురాలు గీతావాణి.

**కళ్యాణదుర్గం : జనవరి 28,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి.**
కళ్యాణదుర్గం పరిధిలోని శెట్టూరు మండలం లక్షంపల్లి గ్రామం ఎంపిపిఎస్ పాఠశాల లో విద్యార్థులకు అక్షరాలు నేర్పడమే కాదు,ఆ అక్షరాలు నేర్చుకునే విద్యార్థుల ఆరోగ్యం, సౌకర్యం కూడా ముఖ్యమేనని నిరూపించారు.లక్ష్మంపల్లి ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు ఎస్.గీతావాణి పాఠశాల ఆవరణలో సరైన వసతులు లేక చెట్ల కింద విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తూ ఇబ్బందులు పడుతున్న కష్టాలను చూసి ఆమె చలించిపోయారు.ఆ సమస్యకు పరిష్కారంగా పాఠశాలలో ఒక చక్కని డైనింగ్ ఏరియాను ఏర్పాటు చేసి



అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.ముఖ్యంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులే నాకు స్ఫూర్తి సంకల్పం సహకారమని,?గీతావాణి గారు కేవలం సమస్యను గుర్తించడమే కాకుండా,దానికి పరిష్కారాన్ని వెతికారు.ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ స్ఫూర్తితో 2025-26 విద్యాసంవత్సరపు 5వ తరగతి విద్యార్థుల గుర్తుగా ఏదైనా శాశ్వత ప్రయోజనం చేకూర్చాలని ఆమె నిర్ణయించుకున్నారు.ఉన్నతాధికారుల అనుమతితో మండల విద్యాశాఖ అధికారుల (ఎంఈఓ) నుండి ముందస్తు అనుమతి తీసుకున్నారు.తోటి ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లీ దండ్రులమద్దతు,తోటి ఉపాధ్యాయుల సలహాలతో,5వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక మరియు శ్రమ సహకారంతో ముందుకు సాగారు.నిర్మాణంలో భాగంగా సంక్రాంతి సెలవులను సైతం లెక్కచేయకుండా,పాఠశాల ఆయా సహాయంతో రేకుల షెడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించారు.గణతంత్ర దినోత్సవ వేళ అభినందనలు ?77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా,ఈ నిర్మాణానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను ఎంఈఓ గారి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.ఒక ఉపాధ్యాయురాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి,సమాజాన్ని భాగస్వామ్యం చేస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడటం పట్ల ఎంఈఓ గారు మరియు తోటి ఉపాధ్యాయులు గీతావాణి గారిని ప్రత్యేకంగా అభినందించి,సనత్కరించార.మరియు విద్యార్థులు దుమ్ము,ధూళి,కాకుల ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా కూర్చుని భోజనం చేస్తుంటే కలిగే తృప్తి వెలకట్టలేనిది.దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలని ఎస్.గీతావాణి తెలిపారు.?ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు చేతులు కలిపితే అద్భుతాలు సృష్టించవచ్చని ఉపాధ్యాయురాలు గీతావాణి నిరూపించారు.

# రోడ్డు ఇలా...ప్రయాణమెలా?



**దువ్వూరు, జనవరి 28( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రం లోని మూడు రోడ్ల కూడలి వద్ద ప్రొద్దుటూరు కు వెళ్లే రహదారి పై గొయ్యి ఏర్పడడంతో ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ఏ ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి త్వరగా గొయ్యిని పూర్చాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి గ్రామ పంచాయతీ లో పనులు చేపట్టాలని, అడిగిన వారందరికీ పని కల్పించాలి - ఎంపీడీఓ సుబ్బారెడ్డి



**దువ్వూరు, జనవరి 28( ప్రజా జ్యోతి )** దువ్వూరు ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పథకం సిబ్బంది సమీక్ష సమావేశం ఎంపీడీఓ సుబ్బారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో పనులు చేపట్టాలని, అడిగిన వారందరికీ పని కల్పించాలని,మెటీరియల్ చెల్లింపు దశ వారిగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రమణా రెడ్డి, ఎపిఓ లక్ష్మీ నారాయణ, ఈసీ ఇందిరా ప్రియంక మరియు టెక్నీకల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# తాళ్లపూడి మండల జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం




**తాళ్లపూడి,జనవరి28,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి సొలస దమయంతి కళ్యాణ మండపంలో జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు జనసేన పార్టీ ఇన్చార్జి టి వి రామారావు హాజరయ్యారు. జనసేన పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా టి వి రామారావు మాట్లాడుతూ పార్టీ ఉన్నత ఆదేశాల ప్రకారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి జనసేన నాయకుడు తన వంతు కృషి చేయాలని అన్నారు. అంతే కాకుండా తాళ్లపూడి మండలంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి ఆలోచన చేస్తున్నామని అన్నారు. మన నాయకుడు పవన్ కళ్యాణ్ ఒక్కడిగా పార్టీ ని స్థాపించి అందరి సహకారంతో నిలబడి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని ఆయనకి మద్దతుగా అందరూ కలిసి మెలిసి పార్టీకి అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రావూరుపాడు ఎంపిటీసీ వీర హరిబాబు, అన్నదేవరపేట సొసైటీ డైరెక్టర్చెవ్వూరి బంగార్రాజు, జనసేన మండల యువజన అధ్యక్షులు పూలపల్లి బాలకృష్ణ, గోలి కుమార స్వామి, కల్లూరు సుబ్రహ్మణ్యం, కాకర్ల సురేష్, తైలం పోసియ్య, కొలుకుల పెద్దబ్బులు, నామన బూరయ్య, సిద్దా రామకృష్ణ, ఏసులంక తాతారావు, బుద్దాల సూర్యనారాయణ, తైలం పోసారావు, చెవ్వూరి రాము,తైలం బాబ్జి, గర్రె శ్రీను, ఆటపాకల శేఖర్ మరియు జన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కమలాపురం మండలంలో సచివాలయాలు, అంగన్వాడీల్లో సిబ్బంది నిర్లక్ష్యం

-- ప్రజల సేవలకు తీవ్ర ఆటంకం




**జనవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపోర్టర్:** వైయస్సార్ జిల్లా కమలాపురం మండల పరిధిలోని కొన్ని గ్రామ సచివాలయాలు మరియు అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది విధుల్లో తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. విధి సమయంలో మొబైల్ ఫోన్లతో కాలక్షేపం చేస్తూ పిల్లలను పట్టించుకోకపోవడం, అలాగే ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఊళ్లలో పర్యటించకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని చాలా శాఖల సిబ్బంది తమ విధులను సమయపాలనతో నిర్వహిస్తున్నప్పటికీ, కొందరు సచివాలయ ఉద్యోగులు మరియు అంగన్వాడీ సిబ్బంది మాత్రం విధులకు సరిగా హాజరుకాకుండా, తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. సరైన పర్యవేక్షణ లేకపోవడం కారణంగా విధుల నిర్వహణలో అనేక లోపాలు చోటుచేసుకుంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ అంశంపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విధుల నిర్వహణను కట్టుదిట్టంగా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలకు తీవ్ర ఆటంకం కలగడంతో పాటు, ప్రజల నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే రాజు సమక్షంలో 15 మంది టిడిపిలోకి

వైఎస్ఆర్సిపి నేతలకు టిడిపి పసుపు కండువా

వైఎస్ఆర్సిపి నుంచి నిరాశ -- టిడిపిలో ఆశ



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 28: మడకశిర ఇన్చార్జ్ :** గుడిబండ మండల పరిధిలోని చిగతూర్పి గ్రామానికి చెందిన దాదాపు 15 మంది వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన నాయకులు బుధవారం టిడిపిలో చేరారు.మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, గుడిబండ మండల సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప సమక్షంలో ఈ చేరిక జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు టిడిపిలో చేరిన నాయకులకు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటాను. మీ సమస్యలు నా సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.చేరిన నాయకులు మాట్లాడుతూ, "వైఎస్ఆర్సిపిలో మాకు న్యాయం జరగలేదు. మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, ఎమ్మెల్యే రాజు నాయకత్వం మాకు ఆకర్షణగా నిలిచాయి" అని తెలిపారు. వారు తమ గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పాన్ని ఎమ్మెల్యేకు తెలియజేశారు.ఎమ్మెల్యే వెంటనే స్పందించి, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్పకు ఆ సమస్యను పరిష్కరించాలంటూ ఆదేశించారు. మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప గ్రామానికి వెళ్లి స్థల పరిశీలన చేసి, విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు.చేరినవారిలో డి. తిప్పేస్వామి, సి. తిప్పేస్వామి, రంగధామప్ప, గుట్టే రంగప్ప, శివన్న, బడ రంగప్ప, ఈరన్న, లక్ష్మీనరసప్ప, నరసింహమూర్తి, రంగప్ప రాజు, రంగయ్య, ఈరలక్కప్ప, వాటర్ మాన్ రంగప్ప, బి. రంగనాథ్ తదితరులు ఉన్నారు.

## నాగవంశ కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

- ఎమ్మెల్సీ బి.టి నాయుడు ,

మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు లను మర్యాదపూర్వకంగా కలిసిన ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** ఎమ్మెల్సీ బి.టి నాయు డు ,మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు ,ఆనంద్ లను విజయవాడ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగవంశం కళ్యాణ మండపానికి అవసరమగు నిధులను మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగవంశం సామాజిక ,సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రబిందువుగా కల్యాణ మండపం నిలుస్తుందని ,పేద కుటుంబాలకు వివాహాలు ,శుభకార్యాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఉంటుందని తెలిపారు. నాగవంశం అభ్యున్నతికి ప్రభుత్వం ద్వారా సాధ్యమైన అన్ని సహాయాలు సమీకరించేందుకు నిరంతం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వెనుకబడిన నాగవంశ కులాన్ని బీసీ డి నుండి బీసీ ఈ జాబితాలో మార్చేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు.

# నేడు రామాపురం క్షేత్రం లో ఉత్తర ద్వార దర్శనం



**జనవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపోర్టర్ :** వైయస్సార్ కడప జిల్లా కమలాపురం మండలం శ్రీరామాపురం పుణ్యక్షేత్రంలో గురువారం శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కొలువైన శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో గురువారం నాడు ఉత్తర ద్వారం నుంచి దేవదేవులు దర్శనం ఇవ్వనున్నారు. ఈ ప్రపంచంలోనే అత్యంత పురాతన విగ్రహ మూర్తులైన శ్రీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవతా మూర్తుల కు ప్రతిరోజు నిత్య కల్యాణాలు జరిగే ఈ ఆలయంలో ప్రతినెల శుక్లపక్ష ఏకాదశి రోజున ఉత్తర ద్వారం తెరుస్తుంటారు అన్ని ఆలయాలలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఉత్తర ద్వారం తెరుస్తారు కానీ ఈ ఆలయంలో సంవత్సరానికి 12 సార్లు ఉత్తర ద్వారం తెరవడం ఒక విశిష్ట ప్రత్యేకత. శ్రీ మహావిష్ణువు మోక్ష అవతారంలో ఈ భువిలో ఎక్కడా లేనివిధంగా మోక్షమార్గం చూపుతూ వెలిసి ఉండడం ఈ ఆలయంలోని మూలవిరాట్ లోని ప్రత్యేకత. గత 15 సంవత్సరాలుగా ఆలయ పునః ప్రతిష్ట అనంతరం ప్రతినిత్యం హరిహర దేవత మూర్తులైన మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామికి శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి కీ ఒకే వేదికపై నిత్య కళ్యాణం జరగడం ఈ ఆలయంలో మాత్రమే జరుగుతుంది. ఉత్తర ద్వారం పైన మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి కొలువై ఉండి ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు అనుగ్రహాన్ని ఇస్తుంటారు సాయంత్రం 5:30కు మాడవీధులలో గరుడోత్సవం అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాదములు నిర్వహిస్తారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఆహార ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అన్నపు రాజు జగదీష్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మాఘమాస శుక్లపక్ష భీష్మ ఏకాదశి సందర్భంగా ఈ ఆలయంలో ఉత్తర ద్వార ప్రవేశం చేసి దేవతామూర్తుల ను దర్శించుకున్న భక్తాదులకు సకల శుభాలు జరుగుతాయని వేద పండితులు వివరిస్తున్నారు.

# దేవరాపల్లి విద్యుత్తు శాఖ ఏ ఈ శంకరరావు సేవలు అద్భుతం.

విధి నిర్వహణలో రాజీ పడని ఏఈ శంకరరావు.



**ప్రజా జ్యోతి దేవరాపల్లి. :** అనకాపల్లి జిల్లా దేవరాపల్లి విద్యుత్తు శాఖ ఏ ఈ కె.శంకరరావు మండలం లో అద్భుతంగా సేవలందిస్తున్నారు.విధి నిర్వహణలో ఎలాంటి రాజీపడకుండా మండల ప్రజలకు మంచి సేవలందిస్తూ పలువురు మన్ననలు అందుకుంటున్నారు ఏఈ శంకరరావు.నిరంతరం? ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు ఆయన.తుఫాన్ సమయంలో గానీ, వర్షాకాలంలో గానీ దేవరాపల్లి మండలంలో విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉంటున్నాయంటే అదంతా ఏఈ శంకరరావు కృషి ఫలితమే. వ్యవసాయ అవసరాలకు గానీ గృహాలకు గానీ విద్యుత్తు కనెక్షన్ కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్నా వెంటనే స్పందించి కనెక్షన్ లు ఇవ్వడంలో ఆయనకు ఆయనే సాటి.మండలంలో విద్యుత్తు విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు ఆయన.అందుకే దేవరాపల్లి మండలంలో ప్రజలు ఏఈ శంకరరావు ను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారు.ఇంతలా మండలం లో అద్భుతంగా సేవలందిస్తున్న ఎలక్ట్రికల్ ఏఈ కె.శంకరరావు ను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎంతగానో అభినందిస్తున్నారు.

## టిడిపిలో చేరిన రాయచోటి వైసీపీ 4వ వార్డు వైసీపీ కౌన్సిలర్ కొలిమి హారూన్ భాషా

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిక.

టీడీపీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.



**విజయవాడ జనవరి 28 ప్రజా జ్యోతి :** విజయవాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సమక్షంలో వైసీపీ నుండి పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు వారికి టీడీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.రాయచోటి 4వ వార్డు వైసీపీ కౌన్సిలర్, వైసీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కొలిమి హారూన్ భాషా,కొలిమి ఇనాయత్ భాషా, ఖాతీబ్ సోహరాబ్ (సర ఇండస్ట్రీస్), మొగల్ ఫైజాన్, మహమ్మద్ ఆడమ్, అలీ నవాజ్, గణి, నోరుల్లహ్ పలువురు ముఖ్య వైసీపీ నేతలు మంత్రి మండిపల్లి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ వైఫల్య పాలనతో విసిగిపోయిన ప్రజలు, నాయకులు ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్తుకు హామీ ఇచ్చే పార్టీగా తెలుగుదేశం పార్టీనే విశ్వసిస్తున్నారని మంత్రితో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో విశ్వాసం, నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. ఇలాంటి చేరికలు రాబోయే రోజుల్లో మరింత పెరుగుతాయని, టీడీపీ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాయచోటి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ, ప్రజల పట్ల ఎల్లప్పుడూ అండగా నిలిచి, వారి సమస్యలను తనవిగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి త్యాగం, కృషి పట్ల గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంపై విశ్వాసంతో ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

# నాగవంశీయుల సమస్యలను పరిష్కరించాలి

– నాగవంశ కుల అభివృద్ధికి సహకారం అందించాలి

– రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ల సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** వెనుకబడిన నాగవంశీయుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ బీసీ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ ,వస్త్ర పరిశ్రమ ల శాఖా మంత్రి ఎస్ సవిత ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరుబోతు రమణారావు పాల్గొని నాగమాశం కులం యొక్క స్థితిగతులను , నాగవంశీయులు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరించారు.వీటితోపాటు ప్రభుత్వం నుండి అందజేయాల్సిన పథకాలు తదితర అంశాలపై మంత్రి సవితమ్మకు , సంబంధిత అధికారులకు పలు అంశాలను ప్రస్తావించి వాటిని త్వరగతిన పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎంతోమంది నాగవంశీయులు నివాసం ఉంటున్నారని బీసీ జాబితా నుండి వారిని తొలగించడంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. తెలంగాణ లో బీసీ జాబితా నుండి తొలగించిన నాగవంశ కులాన్ని తిరిగి చేర్చేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

# కమలాపురంలో కనిపించని వైసీపీ!

– ఇన్‌ఛార్జ్ మార్పు ముంచిందా..! మంచి చేసిందా..?

– కూటమి దెబ్బకు కుదేలైన కంచుకోట

– తిరుగులేని త్రిబుల్ సెంటిమెంట్

– వైసీపీని ఆక్రమిస్తున్న వీరశివ

– సెలవులో సెకెండ్ క్యాడర్...

**జనవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లాను తన కనుసన్నలతో శాశించే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అదే జిల్లాలో వ్య?తిరేక గళాలు వినిపిస్తున్నాయి. కంచుకోట లాంటి క?డ?ప జిల్లాను నిర్లక్ష్యం చేయడమే ఇందుకు నిదర్శనమని కడప గడపలో చర్చ జరుగుతున్నట్టు సమాచారం.మూడున్నర దశాబ్దాలుగా వైఎస్ ఫ్యామిలీకి కంచుకోటగా ఉన్న కడపలో ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డికి ఎదురుగాలి వీస్తోంది. కడప ప్రజల మైండ్‌సెట్‌లో మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఇందుకు జగన్మోహన్‌రెడ్డి వ్యవహారశైలినే కారణమం టున్నారు ఆ పార్టీ నేతలు.! సొంత జిల్లాలోనే జగన్?కు వ్యతిరేకపవనాలు అంత శ్రేయస్కరం కాదని రాజకీయ మేధావులు చెప్పుకొస్తున్నారు.ఉమ్మడి కడప జిల్లాలో పులివెందుల తరువాత ఆ స్థాయిలో వైఎస్ కుటుంబానికి




పట్టు ఉన్న నియోజకవర్గం కమలాపురం. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి ఎవరైనా అది వైఎస్ కుటుంబంపైనే పోటీ అన్నట్లుగా ఉంటుందని అంచనా ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కమలాపురంలో వైసీపీ కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందుకు కారణం ఇంఛార్జ్ మార్పు ముంచిందా.. లేక మంచి చేసిందా అంటూ పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కడప జిల్లాలో కమలాపురం సీటును కంచు కోటగా భావించిన వైసీపీకి కూటమి భారీ షాక్ ఇస్తూ కంచు కోటకు బీటలు వేసి కోలుకోలేని దెబ్బ కొట్టింది. అంతేకాకుండా వరుసగా రెండుసార్లు గెలిచిన వ్యక్తి మూడోసారి గెలవడనే త్రిబుల్ సెంటిమెంట్ ను తిరుగులేని విధంగా కమలాపురం నియోజకవర్గ ప్రజలు అమలు చేశారు. సుమారు 15ఏళ్ళుగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి బిజెపిలో చేరుతున్నానంటూ వచ్చే ఎన్నికల్లో పోటీలో ఉంటానని తనకు బలమైన క్యాడర్ ఉందని ఒకవైపు బహిరంగ ప్రకటనలు చేస్తూనే మరోవైపు చాప కింద నీరులా వైసీపీ నాయకులను ఆకర్షిస్తూ తనవైపుకు తిప్పుకొని ఆక్రమిస్తున్నాడు. కమలాపురం నియోజకవర్గంలోని వైసీపీ సెకెండ్ క్యాడర్ లీడర్లు తమకేమీ పట్టవని సెలవులో ఉన్నట్లు కొందరు వ్యవహరిస్తుంటే మరికొందరు ఏకంగా రాజీనామాలు చేయకుండానే వీరశివ పంచకు చేరుతున్నా మిన్నకుండిపోయిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అంగరంగ వైభవంగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం.

## జనసైనికులతో కిక్కిరిసిన కోనాపురం గ్రామం.భారీ సంఖ్యలో హాజరైన జనసేన నాయకులు,గ్రామ ప్రజలు.

## అతిథులుగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు,అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్,జిల్లా ముఖ్య నాయకులు.

**కళ్యాణదుర్గం : జనవరి 28,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు బ్రహ్మసముద్రం మండలం,కోనాపురం గ్రామంలో జనసేన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంను అంగరంగ వైభవంగా ఘనంగా పండుగలా నిర్వహించడం జరిగింది.అదేవిధంగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ బహిరంగ సభ జనసేన నాయకులు,వీరమహిళలు,జనసైనికులు మరియు గ్రామ ప్రజలతో విజయవంతంగా సాగింది.జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు,అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్ గారికి ఘనంగా సాదర స్వాగతం పలికిన జనసైన్యం.పూల వర్షం కురిపించిన కార్యకర్తలు,అభిమా



నులు.మంగళ హారతులు పట్టిన వీరమహిళలు, ఆడపడుచులు.ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్ గారు మాట్లాడుతూ,గ్రామీణ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తాము.జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో అభివృద్ధిని వికేంద్రీకరణ చేస్తూ,రాజకీయాలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం.మీకు ఏ కష్టం వచ్చినా కార్యకర్తగా ముందుండి పరిష్కరిస్తాను అని చక్కటి ప్రసంగంతో జనసేన జిల్లా అధ్యక్షులు,అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్ గారు ఆకట్టుకున్నారు.కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ ఆధ్వర్యంలో జై జనసేన అని,పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి,టి.సి.వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో మార్మోగిన కోనాపురం గ్రామం.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కమిటీ నాయకులు,జనసేన ప్రభుత్వ డైరెక్టర్లు,జనసేన నియోజకవర్గ నాయకులు,జనసేన మండల నాయకులు,జనసేన మండలాల అధ్యక్షులు,వీరమహిళలు, జనసైనికులు,అభిమానులు,కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర ఖజానాకు రెవెన్యూను అందించే శాఖలు రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను అధిగమించాలి



జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**మదనపల్లి, జనవరి 28 ప్రజా జ్యోతి :** జిల్లాలో రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని అందించే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, అటవీ శాఖ, పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖ, రవాణా శాఖలకు కేటాయించిన వార్షిక ఆదాయ లక్ష్యాలను వందశాతం సాధించడమే కాకుండా అధిగమించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్?లో ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదాయం సృష్టించే శాఖల్లో వనరుల సమర్థ వినియోగం, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, లక్ష్య సాధనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా కఠిన చర్యలు తీసుకుంటూ ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. ఆదాయాన్ని పెంచడం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ప్రతినెల దీనిపై సమీక్ష సమావేశం సంబంధిత శాఖలతో జరుగుతుందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ రెవెన్యూ ఆదాయ శాఖల్లో వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదాయం తెచ్చిపెట్టే వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కట్టుదిట్టంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# సీపీఎం చేపట్టిన సంతకాల సేకరణకు విశేష స్పందన!

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించాలి.

లేకపోతే ఫిబ్రవరి 2న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ వెల్లడి.




**జనవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** కడప నగరం ఎర్రముక్కపల్లె ప్రాంతంలో పెండింగ్ లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఆ పార్టీ కడప నగర కార్యదర్శి రామమోహన్ తెలియజేశారు. బుధవారం నాడు కడప నగరం ఎర్రముక్కపల్లె రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రైల్వే బ్రిడ్జిని ఏడాదిలో పువ్వు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీ అమలు కలవడం లేదన్నారు. ప్రజల ఒత్తిడి మేరకు ఎర్రముక్కపల్లి వైపు మాత్రమే పూర్తి చేశారన్నారు. భాకరాపేట వైపు ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. వేలాదిమంది ప్రజలు ఇబ్బంది పడుతున్నా పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయడం మీద ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు.విశ్వనాథపురం నుండి చింతకొమ్మదిన్నె మండలంలో అనేక గ్రామాలకు దాదాపు 70 వేల మంది ప్రజలు, 35 నుండి 40 గ్రామాలకు ఇది ప్రధాన రహదారన్నారు.ఈ రహదారి గుండా వెళ్లడానికి అవకాశం ఉందన్నారు. రైల్వే, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు సమన్వయం చేసుకుని అవసరమైన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిబ్రవరి రెండో తేదీన ప్రజలు చేసిన సంతకాలతో కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి సంతకాల కాపీలను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని ఆయన తెలిపారు.అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో రిలే దీక్షలు, తదితర రూపాల్లో కార్యాచరణను రూపొందిస్తామని ఆయన తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా అధికార యంత్రాంగం అవసరమైన నిధులను కేటాయించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్, నాయకులు రామకృష్ణారెడ్డి, నరసింహ, తిమ్మయ్య, స్థానిక నేతలు లక్ష్మీ నారాయణ, పొన్నోలు సుబ్బిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, మోహన్ బాబు, కృష్ణారెడ్డి, రామమోహన్ రెడ్డి, అంకమ్మ, విజయ, భవాని, రమాదేవి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# యండిపిఎస్ అన్నమయ్య జిల్లా మండల కమిటీ సమావేశం

ముఖ్య అతిథిగా విచ్చేసిన యండిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖరన్న

గ్రామస్థాయి నుండి మాదిగలు అభివృద్ధి చెందే దిశగా పనిచేయాలి

మాదిగల అభివృద్ధి, సంక్షేమమే యండిపిఎస్ ప్రధాన లక్ష్యం

రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్




**అన్నమయ్య జిల్లా జనవరి 28 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో యండిపిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు దొడ్డి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నమయ్య జిల్లా మండలాల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి యండిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం యండిపిఎస్ అన్నమయ్య జిల్లా మండల సమావేశంలో ఆయన మాదిగ జాతి ముద్దుబిడ్డలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో మాదిగ జాతికి ఎలాంటి సమస్యలు వచ్చిన యండిపిఎస్ నాయకత్వం ముందు ఉంటుంది అంతే కాదు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మాదిగ ప్రజలు రాబోయే రోజుల్లో ఆధిపత్య కులాలతో సమానంగా విద్య,ఉద్యోగం, ఆర్థిక రంగాలలో రాజ్యాధికారంలో మాదిగలు ఎదగాలని దీనికి మాదిగ జాతి ప్రజలు కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలి.మనం సమాజంలో రాజకీయ నాయకుల దగ్గర అగ్ర కులస్తుల దగ్గర బానిసత్వాన్ని వదిలి భవిష్యత్ తరాల కోసం మనం ఏవిధంగా ముందుకెళ్లాలి అని ఆలోచనతో ప్రతి మాదిగ ప్రజలు ముందడుగు వేయాలని గతంలో కొంతమంది మాదిగ నాయకులు గల్లీకొక మాదిగ సంఘం పెట్టుకొని మాదిగ జాతిని బానిసత్వం వారి అవకాశాల కోసం రాజకీయ నాయకులకు తొత్తులుగా మారిపోయారు ఇవన్నీ మాదిగ జాతి ప్రజలకు గుర్తు చేసుకోవాలని,ఎక్కడ మాదిగల సమస్యలపైన, వారి అభివృద్ధి పైన పోరాటం చేసింది లేదని, మాదిగ సంఘాల నాయకుల మని చెప్పుకునే కొంతమంది వారి రాజకీయ స్వలాభాల కోసం మాదిగ జాతిని అడ్డం పెట్టుకొని వారు ఆర్థికంగా ఎదగడం కోసం వాడుకున్నారే తప్ప ఎక్కడ కూడా మాదిగల అభివృద్ధి కోసం ఏ నాయకుడు పనిచేయలేదని అన్నారు. కాబట్టి మన యండిపిఎస్ అన్ని ప్రజా సంఘాలకు భిన్నంగా మాదిగల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా మనమందరం ముందుకెళ్లి మాదిగలు విద్య వైద్యం ఆరోగ్యం పారిశ్రామిక రంగాలలో ఎదిగే విధంగా మనం కృషి చేయాలని అప్పుడే మాదిగలు అభివృద్ధి చెందుతారని యండిపిఎస్ అన్నమయ్య జిల్లా మండలాల కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా నాయకులు,అన్నమయ్య అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గస్థాయి జిల్లా స్థాయి వరకు యండిపిఎస్ నాయకత్వాన్ని బలపరిచి మాదిగల సమస్యలను పరిష్కరించే విధంగా మనం ముందుకు వెళ్లాలని చెప్పడం జరిగింది. రానున్న రోజుల్లో పెద్దపల్లి శేఖర్ అన్న అనుకున్న లక్ష్యాన్ని మనం సాధించే వరకు ఆయన వెన్నంటే ఉండి ప్రభుత్వాలను మెడలు వంచి మన హక్కులను సాధించుకునే దిశగా మన పోరాటం చేయాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికియండిపిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సివి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్నకేశవులు, రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య, యండిపిఎస్ రాయలసీమ ఇంచార్జ్ విజయకుమార్, చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ పురుషోత్తం అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులు నాగేశ్వరరావు ,అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ నాగార్జున అన్నమయ్య జిల్లా కార్యదర్శి కృష్ణయ్య అన్నమయ్య జిల్లా కార్యదర్శి ఎం పి టి సి రామరాజు రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్ పుంగనూరు ఉపాధ్యక్షులు హరిబాబు సంబేపల్లి మండల అధ్యక్షులు బాబు, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, గౌరవ అధ్యక్షులు మనీ తిరుమల రామాపురం మండల అధ్యక్షులు ధోని గౌరవాధ్యక్షులు రమణయ్య యండిపిఎస్ నాయకుడు ప్రతాప్, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు బాబు ,కేవీ పల్లి మండల అధ్యక్షుడు ఆంజనేయులు ఉపాధ్యక్షుడు అశోక్, చౌడేపల్లి మండల అధ్యక్షుడు అంజప్ప పీలేరు మండల అధ్యక్షుడు హరినాథ్ గౌరవాధ్యక్షుడు గుర్రప్ప సదుం మండలాధ్యక్షుడు రామచంద్రయ్య, చంద్రమోహన్ నరేష్ జయరాం మురళి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యండిపిఎస్ నాయకులు హాజరవ్వడం జరిగింది.


## ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి

--ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు,ఏవో జోకా అమృత




**కాకినాడ జిల్లా 28 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని ప్రత్తిపాడు ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్ బాబు చెప్పారు.స్థానిక మండల మహిళల సమాఖ్య కార్యాలయంలో వ్యవసాయ శాఖాధికారిణి అమృత,ఏపిఎం జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వ్యవసాయ అనుబంధ సంస్థల తదితర వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలకు పురుగులు ముందు వాడకాన్ని తగ్గించి,సేంద్రియ ఎరువులను వాడాలని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం చేసి మంచి వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలకు అందించాలని కోరారు.అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలు భూగర్భ జలాలను కలుషితం చేస్తాయనీ మరియు నేల సారాన్ని తగ్గిస్తాయన్నారు.అలాగే సముద్రాల్లో చేరిన ప్లాస్టిక్ జలచరాలకు ముప్పు కలిగిస్తోందన్నారు.ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల అధికారి నికేష్ వర్మ,జిల్లా మార్కెటింగ్ టీం మూరా చిన్నబాబు,మండల మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ శ్రీదేవి,కార్యదర్శి వెంకటలక్ష్మి, సీసీలు వెంకట్,ప్రసాద్,నాగేశ్వరరావు,వివో ఓబీలు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా పురస్కారం అందుకున్న ఎమ్మార్వో సూర్యప్రభకు వీఆర్వోలు ఘన సన్మానం



**కాకినాడ జిల్లా జనవరి 28 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ):** కాకినాడలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మరియు ఇతర ఉన్నతాధికారులు చేతుల మీదుగా ప్రజా సేవలో విశిష్ట ప్రతిభ చూపినందుకు సేవా పురస్కారాలు,ప్రశాంస పత్రాలు అందుకున్న ప్రత్తిపాడు ఎమ్మార్వో ఎం సూర్యప్రభ,టైపిస్ట్ ప్రసన్నలను ఆర్ఐ గోపాలకృష్ణ,మండల వీఆర్వోల సంఘ అధ్యక్షుడు ఈపి రాజేష్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన వీఆర్వోలు,మండల రెవెన్యూ సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ ఎమ్మార్వో ఎం సూర్యప్రభ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో పారదర్శకమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు.భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో,ప్రభుత్వ పథకాల అమలులో ఎమ్మార్వో సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఆమె సేవా పురస్కారం అందుకోవడం ఎమ్మార్వో కార్యాలయానికి గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎమ్మార్వో ఎం సూర్యప్రభకు,టైపిస్టు ప్రసన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

## నాణ్యమైన భవనాల నిర్మాణానం .డిఈఈ రఘునాథ రావు నాయుడు ధ్యేయం.

ప్రభుత్వ భవనాల నిర్మాణాలలో రాజీపడని రఘునాథ రావు నాయుడు.



**ప్రజాజ్యోతి చింతపల్లి.:** నాణ్యమైన ప్రభుత్వ భవనాలు నిర్మించడంలో ఆయనకు ఆయనే సాటి.నిర్మాణాల విషయం లో ఎలాంటి రాజీ పడకుండా అద్భుతంగా నిర్మాణాలు చేపట్టారు, చేపడుతున్నారు ఆయన.ఆయన ఎవరో కాదు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( డి ఈ ఈ) రఘునాథ రావు నాయుడు.ఆయన ఇక్కడ విధుల్లో చేరిన నాటి నుంచి ఎన్నో ప్రభుత్వ భవనాలు చక్కని నాణ్యత తో నిర్మాణాలు జరిగేటట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వస్తున్నారు.అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో భవనాల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయించిన ఘణత డిఈఈ రఘునాథ రావు నాయుడు కే దక్కుతుంది. కాంట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు సమావేశమవుతూ నిర్మాణల విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా సూచనలు సలహాలు ఇస్తూ నాణ్యమైన నిర్మాణాలు జరిగేటట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు ఆయన.మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఎలాంటి సౌకర్యాలు లేని ప్రాంతాల్లో సైతం ప్రభుత్వ భవనాలు నాణ్యత తో నిర్మాణాలు సాగుతున్నాయంటే అదంతా డిఈఈ రఘునాథ రావు నాయుడు చలవే.ఇంతలా చక్కని నాణ్యత తో నిర్మాణాలు చేబడుతున్న చింతపల్లి గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ డిఈఈ రఘునాథ రావు నాయుడు ని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఎంతగానో అభినందిస్తున్నారు.

## జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి జ్యోత్స్న ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు చదువు ,చైతన్యం ,ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగితేనే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధించగలరన్నారు. బాలికలకు సమాన హక్కులు ,భద్రత ,గౌరవం కల్పించాల్సిన భాధ్యత ప్రతీ ఒక్కరి పైన ఉందన్నారు. బాలకల రక్షణ కోసం బలమైన చట్టాలు ఉన్నాయని ,చట్టాలపై ప్రతీ ఒక్క ఆడపిల్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. లింగ వివక్ష,బాల్య వివాహాలు ,వేధింపులపై బాలికలు భయపడకుండా ధైర్యంగా నిలబడాలని సూచించారు. సమస్య ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులను , న్యాయవ్యవస్థను ఆశ్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వై.వి బ్రహ్మం , కె అశోక్ కుమార్ , ఎం రాము ,హాస్టల్ వార్డెన్ నిర్మల పాల్గొన్నారు.

# 2026 లోనే ఏడు చెరువులకు నీరు అందిస్తాం






మీ అందరి బలంతో గుంతకల్లు రెండవసారి ఎమ్మెల్యే గా చరిత్రను తిరగరాస్థా... ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జనవరి 28 (ప్రజా జ్యోతి):** మండలం ఉన్న నల్లగొండ గ్రామం నుండి నల్లదాసరిపల్లి గ్రామానికి కొత్తగా కోటి 50 లక్షల రూపా యలతో నిర్మించిన బిటి రోడ్డును శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్ మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లగొండ మరియు నల్ల దాసరపల్లి గ్రామాల ఎన్నో ఏండ్ల కళ ఈ తారు రోడ్డు. ఆరోజు కేవలం 30 రోజుల్లోనే కర్నూల్ లోని ఆలూరు నుండి గుంతకల్ కి ఎమ్మెల్యే టికెట్ తీసుకువచ్చిన సమయంలో మీ అందరికీ ఇచ్చిన హామీ ప్రకారం మాటను నిలబెట్టుకుం టూ ఈరోజు కేవలం సంవత్స రం నర కాలంలో రోడ్డును పూర్తిచేసి ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉంది. కేవలం 30 రోజుల్లోనే నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిం చిన మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇలాగే మనం అందరం కలిసికట్టుగా ఉండి రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ ఎన్నికలలో అన్ని స్థానాలు సాధించుకుని మన నియోజ కవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుకుందాం,ముఖ్యంగా ఏడు చెరువుల కు నీరు అందించే మాటను కట్టుబడి ఉన్నాను, ఖచ్చితంగా 2026 లోనే నీరు అందించి గుంతకల్ నియోజకవర్గ చరిత్రను తిరగ రాసి రెండోసారి ఎమ్మెల్యేగా మీ అందరి బలంతో గెలుపొందుతాను,2024 ఎన్నికల్లో భారీ మెజారిటీతో 164 సీట్లతో గెలుపొందిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేయడంతో పాటు సంక్షేమాన్ని అభివృద్ధిని సమానంగా అందిస్తుంది. సంక్షేమంలో భాగంగా వృద్ధులకు వితంతువులకు 4000 పింఛన్ వికలాంగులకు 6000 మంచానికి పరిమితం ఉన్న వారికి 15000 డయాలసిస్ పేషెంట్లకు పదివేల రూపాయలు అందిస్తుంది. దీపం టు పథకంతో సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు, మహిళల కోసం రాష్ట్రం అంతా ఉచిత బస్సు ప్రయాణం. పెట్టుబడి సాయంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం. ఇప్పటికే రెండు విడతలు 14 వేల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది మూడో విడత ఫిబ్రవరిలో 6000 కూడా జమవుతాయి.పేదల అభ్యున్నతి కోసం పి 4, మరియు పూర్ టు రిచ్ విదేశాలు పర్యటిస్తూ పెట్టుబ డులు తీసుకుని వస్తూ నిరు ద్యోగ యువతీ యువకులకు ఉద్యోగా అవకాశాలు కల్పిస్తు న్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలు ప్రభుత్వ ఉద్యోగాలు, 6000 కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే ఎస్ సి ఆర్ ఎం యు పోరాడుతుంది




**గుంతకల్లు జనవరి 28 (ప్రజా జ్యోతి):** కార్మికుల హక్కుల కోసమే పోరాటం మే కాకుండా కార్మికుల యొక్క కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని కూడా కోరుకుంటామని గుంతకల్ డివిజన్ సెక్రెటరీ కామ్రేడ్ ఎస్ విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక డీజిల్ షెడ్ లో ఆయన మాట్లాడుతూగత నెల 8వ తారీఖున డీజిల్ లోకో షెడ్ లో పనిచేస్తున్న వై రామ్మోహన్ రెడ్డి రోడ్డు యాక్సిడెంట్ కు గురై మరణించడం జరిగిందినీ అన్నారు. వై రామ్మోహన్ రెడ్డి ఎస్ సి ఆర్ ఎం యు లో మెంబర్షిప్ ఉండటం వలన యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద రెండు లక్షల రూపాయలు చెక్కును ఈరోజు ఎలక్ట్రికల్ లోకో షెడ్ లో గుంతకల్ డివిజన్ డివిజన్ సెక్రెటరీ కామ్రేడ్ ం.విజయకుమార్ అదేవిధంగా టిఆర్ఎస్వో , ఎస్సార్ ది ఈ ఈ వీరయ్య చేతులమీదుగా రెండు లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందినీ అన్నారు. ఎస్ సి ఆర్ ఎం యు కార్మికుల హక్కుల కోసమే పోరాటం కాకుండా కార్మికుల యొక్క కుటుంబ సభ్యుల యొక్క క్షేమాన్ని కూడా కోరుకుంటుందినీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఆర్ఎంయు డీజిల్ షెడ్ బ్రాంచ్ సెక్రటరీ కేవ్ శివాజీ, చైర్మన్ వై సుధాకర్, ట్రెజరర్ సి శివన్న మరియు ఆఫీస్ బేరర్స్ అదేవిధంగా ఎంప్లాయిస్ అందరు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో “3డీ ప్రింటింగ్ & మినియేచర్ పెయింటింగ్” రెండు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం




**గుంతకల్లు జనవరి 28 (ప్రజా జ్యోతి)**::స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో పీఎం--ఉషా పథకం మరియు జీఐఈఐ స్కీమ్ గ్రాంట్లతో సాఫ్ట్ కంపోనెంట్ కార్యకలాపాలలో భాగంగా “3డీ ప్రింటింగ్ డ మినియేచర్ పెయింటింగ్” అనే అంశంపై రెండు రోజుల వర్క్?షాప్?ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ డా. నారాయణ భరత్ గుప్తా, ఐఏఎస్, ఆదేశాల ప్రకారం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మయ్య ఈ కార్యక్రమానికి పరిరక్షకులుగా ఉండగా, వైస్ ప్రిన్సిపాల్ ఎ. రవి శంకర్ శర్మ పీఎం--ఉషా కోఆర్డినేటర్?గా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఈ వర్క్‌షాప్ లో విద్యార్థులకు ఆధునిక 3డీ ప్రింటింగ్ సాంకేతి కత, డిజైన్ మోడలింగ్, అలాగే మినియేచర్ పెయింటింగ్ కళలో నైపుణ్యాలు పెంపొందిం చేలా శిక్షణ అందించనున్నారు. పరిశ్రమల అవసరాలకు అను గుణంగా విద్యార్థులను తీర్చి దిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఈ కోర్స్ కోఆర్డినేటర్ డా. ఎస్. పావని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణ భావనలను పెంపొందించేం దుకు ఈ వర్క్?షాప్ దోహద పడుతుందని ఇన్చార్జి ప్రిన్సిప ల్.డా. కే గోపి నాయక్ ఆశాభా వం వ్యక్తం చేసింది. ఇమాజిన్ -- క్రియేట్ -- ఇన్నోవేట్” అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది.

## గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన కురుబ సోమశేఖర్



**గుంతకల్లు జనవరి 28 (ప్రజా జ్యోతి):** స్థానిక పాత గుంతకల్ వాసి అయిన కురుబ సోమ శేఖర్ గ్రూపు 2 ఉద్యోగం సాధించాడు. కురుబ సోమ శేఖర్ తెలిపిన వివరాల మేరకు తండ్రి కురుమ రామాంజనే యులు 2015 సంవత్సరంలో మరణించినాడు.తల్లి ఎర్రమ్మ వీరికి మొదటి సంతానం గా కురబ సోమశేఖర్ పుట్టానని అన్నారు.గతంలో కేంద్ర ప్రభుత్వంలో రైల్వే ట్రాక్ మ్యాన్ గా పని చేసి తరువాత. రాష్ట్ర ప్రభుత్వంలో సచివాల య అడ్మిన్ సెక్రటరీగా పోస్ట్ వచ్చినప్పటికీ రైల్వే లో చేరి కొంత కాలం పని చేసి ఏపీపీఎస్సీ గ్రూప్ 2 కి ప్రిపేర్ అయ్యి ప్రస్తుత ఫలితాలలో గ్రూప్ 2 లో ఏ ఎస్ ఓ ( జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్) గా ఎంపికయ్యానని అన్నారు. నా తల్లి వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన మా తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## సీపీఐ (ఎమ్ ఎల్) చంద్ర పుల్లా రెడ్డి పార్టీ అనుబంధ కేంద్ర, రాష్ట్ర, ప్రజా సంఘాలు రద్దు

**పిఓడబ్లు సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు**

**త్వరలో పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం**

**సీపీఐ( ఎమ్ ఎల్) సీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్**

**హైదరాబాద్ :** సంగారెడ్డి పట్టణం లో జరిగిన పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో ఇటీవల జరిగినా కొన్ని పరిణామాలతో పార్టీ కి నష్టం కల్గే చర్యల వల్ల పార్టీ పొలిట్ బ్యూరో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి కొన్ని తీర్మానాలు చెయ్యడం జరిగిందని సీపీఐ( ఎమ్ ఎల్) సీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ నేడొక ప్రకటనలో తెలిపారు. పార్టీ అనుబంధ ప్రజా సంఘాలు ఇఫ్టు, పిఓడబ్లు ,పివైఎల్ ,రైతు కూలి సంఘం, పిడిఎస్యు తదితర ప్రజా సంఘాల ను రద్దు చేయ్యడం జరిగింది,ఇక పై ఈ సంఘాల తో ఉన్న నాయకత్వం ఈ సంఘాల పేరుతో పని చెయ్యరాదని పార్టీ పొలిట్ బ్యూరో కోరడమైనది,త్వరలో జాతీయ స్థాయి ప్లీనరీలో పార్టీ ప్రజా సంఘాలు ఏర్పాటు చేస్తుందని,కొన్ని ప్రత్యేక పరిస్తితి లో పిఓడబ్లు సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేసింది జాతీయ కార్యదర్శి వెలుగు వనిత,ప్రసిడెంట్ గా సంపంగి పద్మక్క ,గడిపే విమల ను పార్టీ పొలిట్ బ్యూరో నియామకం చేసింది

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది

**మున్సిపాలిటీ నామినేషన్,పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**జగిత్యాల :** అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో కోరుట్ల,రాయికల్ పట్టణాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను, పలు పోలింగ్ కేంద్రాలను అదనపు ఎస్పీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి పరిశీలించారు.అక్కడ కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ, నిర్వహణ తీరు, భద్రతా ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. అదనపు ఎస్పీ వెంట డిఎస్పి రాములు, కోరుట్ల సీ.ఐ సురేష్, ఎస్.ఐ లు చిరంజీవి, సుధీర్ రావు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థుల సంఖ్యను పెంపుకు కృషి చేయండి

**జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్**

**కోరుట్ల :** అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మోహన్ రావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిబంధన కనుగుణంగా సరుకులు పంపిణీ చేయాలని. ప్రతి విద్యార్థి యొక్క ఎదుగుదలను నమోదు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప్రీ ప్రైమరీ లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని తెలిపారు. గర్భిణులకు బాలింతలకు విధిగా పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. కిషోర్ బాలికలకు కావలసిన సూచనలను చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం అందరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి నరేష్ తో పాటు మెట్ పల్లి ప్రాజెక్టు సూపర్వైజర్ కె. మణెమ్మ మరియు ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ :** ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గురువారం నుంచి ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.కలెక్టర్ వెంట జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ఉన్నారు.

# సర్వజన హితం కోసమే రాజశ్యామల యాగం

## డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు

**హైదరాబాద్ :** ఆధ్యాత్మిక భావనతో నిర్వహించే కార్యక్రమాలు సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకుని జరుగుతాయని తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. సనాతన ధర్మం, సంప్రదాయ ఆచారాలు, పూజా విధానాలు ప్రజలను సన్మార్గంలో నడిపించడానికే ఉద్దేశించబడ్డవని ఆయన స్పష్టం చేశారు. రాజశ్యామల యాగం వంటి యజ్ఞాలు, హోమ క్రతువులు సర్వజన హితాన్ని లక్ష్యంగా చేసుకుని నిర్వహించబడతాయని తెలిపారు. ధర్మ పరిరక్షణ ద్వారా సమాజంలో శాంతి, శ్రేయస్సు నెలకొల్పడంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.జనవరి 19 నుంచి 28 వరకూ పది రోజుల పాటు శ్రీ రాజశ్యామల దేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించగా, ఇవాళ పూర్ణాహుతితో ముగిశాయి. ఈ సందర్భంగా డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఈ మహోత్సవాలు శ్రీ విద్యా శక్తి పీఠం ఆధిపతి శ్రీ నారాయణం చక్రవర్తుల శర్మ మార్గదర్శకత్వంలో నిర్వహించబడ్డాయి. కార్యక్రమాలు శ్రీ విద్యా శక్తి పీఠంలో, ఆర్‌కే పురం, హైదరాబాద్‌లో జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరా వడంతో పీఠ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. ముగింపు రోజైన ఇవాళ బుధవారం వేదపండితులు, ఘనపాఠులు ఆధ్వర్యంలో శాస్త్రోక్త విధానంలో యాగాంగ రంగా వైభవంగా పూర్ణాహుతి నిర్వహించబడింది. హోమాలు, యాగ క్రతువులు, పారాయణాలు వేదోక్తంగా జరిగాయి.పది రోజుల పాటు మహిళా భక్తుల విశేష పాల్గొనతో కుంకుమార్చన, విష్ణు అష్టోత్తర, సహస్రనామావళి పారాయణం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఉపాసకులు రాంసుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. పూర్ణాహుతి అనంతరం తీర్థ ప్రసాద స్వీకరణ తర్వాత, పీఠం ఆధ్వర్యంలో డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావును శాలువాతో సత్కరించి, లడ్డూ ప్రసాదం అందజేశారు.



## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ పెబ్బేరు మున్సిపాలిటీ ప్రధాన నాయకులు



**వనపర్తి :** పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన మాజీ ఎంపిటిసి, మాజీ కోఆప్షన్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, మాజీ వార్డు సభ్యుడు అయిన ఐజాక్ తో పాటు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గంధం వెంకటయ్య, నరేందర్ లు బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీకి అవసరం ఉన్న సమయంలో మీరు రావడం అభినందనీయమని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు మీరు మనస్ఫూర్తిగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ హయంలో పదవుల్లో ఉన్నామే తప్ప ఎలాంటి గౌరవ మర్యాదలు ఉండేవి కావని నేను కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేద కందుతున్నాయని ఆకర్షితులమై నేడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల

# నామినేషన్ ప్రక్రియను సందర్శించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి




**సిద్దిపేట :** సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి చేర్యాల పట్టణంలోని పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పురపాలక సంఘం మరియు దుబ్బాక మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను ను జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.మునిసిపాలిటీ ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేశారు. మన జిల్లాలో చేర్యాల, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ మున్సిపాలిటీలో బుధవా రం నుండి 3 రోజుల పాటు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయా మున్సిపల్ సెంటర్ లో నామినేషన్ స్వీకరించడం జరుగుతుంది. 4 మున్సిపాలిటీల్లో 72 వార్డులలో 176 పోలింగ్ స్టేషన్ లలో ఫిబ్రవరి 11 వ తేదీన పోలింగ్, 13 వ తేదీన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం సెంటర్ చుట్టు 100 మీటర్లలో 144 సెక్షన్ అమలుతో పాటు నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి పంపించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. నామిని అభ్యర్థి సెంటర్ కి వచ్చిన సమయం నుండి నామినేషన్ వేసి బయటికి వెళ్ళే సమయాన్ని నోట్ చేసుకుని మొత్తం ప్రక్రియను వీడియో తీయించాలని మున్సిపల్ కమిషనర్లు ఆదేశించారు. నామినేషన్ సెంటర్ లో ఫోన్ అనుమతి లేదని అన్ని సెంటర్లలో 100 శాతం వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని తెలిపారు.

# కారులో బయల్దేరిన 8 మంది స్నేహితులు.. గమ్యం చేరకుండానే..

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పై వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి పిల్లర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు యువకులు అక్కడి కక్కడే మృతి చెందగా.. మరి కొందరు గాయపడ్డారు. గమనించిన స్థానికులు వారిని హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.బుధవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు మృతి చెందిన ఘటన హైదరాబాద్ నగర సమీపంలోని ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పై వెలుగు చూసింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. అయితే ప్రమాద సమయంలో సుమారు 8 మంది విద్యార్థులు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానిక హాస్పిటల్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయి వరుణ్, నిఖిల్, వెంకట్, రాకేశ్, యశ్వంత్, సాత్విక్, హర్షవర్ధన్, అభినవ్ అనే 8 మంది యువకులు కారులో బుధవారం ఉదయం మౌలాలి నుంచి పోచారం వైపు వెళ్తున్నారు. అయితే కారు వేగంగా ఉండడంతో ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌పైకి రాగానే అదుపుతప్పి 97వ పిల్లర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయి వరుణ్, నిఖిల్ అక్కడికక్కడే మృతి చెందగా.. వెంకట్, రాకేష్ స్వల్పంగా గాయపడ్డారు. మిగతా స్నేహితులకు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.స్థానికుల సమాచారంతో వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు గాయపడిన వెంకట్, రాకేశ్‌ను సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మృతదేహాలను వెలికితీసి పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు.


# నటిగా ఎంట్రీ ఇస్తున్నా..



బిగ్‌బాస్ ఫేమ్ స్రవంతి చొక్కారపు యాంకర్‌గా ఫుల్ బిజీగా ఉంది. ఓపక్క సినిమా ఈవెంట్స్ చేస్తూ మరో పక్క సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటోంది. తాజాగా ఆమె ఓ సినిమా చేసింది. సుహాస్ హీరోగా నటిస్తున్న హే భగవాన్ మూవీలో స్రవంతి ఓ కీలక పాత్ర పోషించింది. బుధవారం హే భగవాన్ సినిమా టీజర్ రిలీజైంది. ఈ సందర్భంగా యాంకర్ స్రవంతి మాట్లాడుతూ.. నటిగా ఇది నా ఫస్ట్ స్పీచ్.. కాబట్టి ముందు నా గురించి చెప్తాను. నా పేరు స్రవంతి చొక్కారపు. అనంతపురం జిల్లాలోని కదిరి నా స్వస్థలం. నటి అవ్వాలన్న ఆశతో 2009లో ఇండస్ట్రీకి వచ్చాను. కానీ నటి అవడానికి ఇన్నేళ్లు పట్టింది. హే భగవాన్‌తోనే నటిగా లాంచ్ అవాలని రాసిపెట్టుందేమో! దర్శకుడు గోపి ఒక్క ఆడిషన్ కూడా తీసుకోకుండా నన్ను సెలక్ట్ చేశారు. నేరుగా షూటింగ్‌కే పిలిచి ఆయనకు కావాల్సినట్లు నటించేలా చేశారు. ఈ మూవీలో నేనే సర్‌ప్రైజ్. సుహాస్ చాలా తక్కువగా మాట్లాడతారు. అయితే ఒక సీన్ కోసం నాకు చాలా సపోర్ట్ చేశారు. యాంకర్‌గా నన్ను ఎలా నిలబెట్టారో నటిగా కూడా అలాగే నిలబెడతారని కోరుకుంటున్నాను అని చెప్పుకొచ్చింది. ఇది చూసినవాళ్లు తనకు కంగ్రాట్స్ చెప్తున్నారు. అయితే స్రవంతి గతంలోనే నటిగా మారింది. బ్యాడ్ గాళ్స్ మూవీలో యాక్ట్ చేసింది. ఈ మూవీ వచ్చి ఎంతోకాలం అవలేదు. గతనెలలోనే విడుదలైంది. 2025 డిసెంబర్ 25న రిలీజైన ఈ మూవీ ఫ్లాప్‌గా నిలిచింది. బహుశా అందుకేనేమో.. దాన్ని పక్కనపెట్టి హే భగవాన్ తన తొలి సినిమా అని చెప్తోందని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

## రక్తం చూడని యుద్ధం ఉంటుందా? ఆసక్తికరంగా దీక్షిత్ శెట్టి ‘శబర’ టీజర్

‘దసరా’, ‘దియా’, ‘ది గర్ల్‌ఫ్రెండ్’ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన టాలెంటెడ్ నటుడు దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ‘శబర’. ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేసింది చిత్రబృందం. ఈ టీజర్ చూస్తుంటే బంగారం నిధి వేటకి సంబంధించిన నేపథ్యంలో సాగే కథలా కనిపిస్తుంది. కిలారు ప్రేమ్ చంద్ దర్శకత్వంలో ఒక ఇంటెన్స్ పవర్‌ఫుల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో దీక్షిత్ శెట్టి మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ చిత్రంలో మిషా నారంగ్ కథానాయికగా నటిస్తుండగా, మోహన్ భగత్, రాజీవ్ గోవింద పిళ్ళై, కృతికా సింగ్ యాదవ్, భూషణ్ కళ్యాణ్, ఆరుష్, ప్రమోదిని వంటి పలువురు నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. హర్షిత చదలవాడ, దుర్గ చుంచు మరియు రమాదేవి కిలారు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు మిథున్ ముకుందన్ అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. అజయ్ అబ్రహం జార్జ్ సినిమాటోగ్రఫీ, భువనేష్ మణివన్నన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించగా, నటరాజ్ మాడిగొండ యాక్షన్ సన్నివేశాలను అద్భుతంగా రూపొందించారు. అత్యున్నత సాంకేతిక విలువలతో, హార్న్‌బిల్ విఎఫ్ఎక్స్ సంస్థ విజువల్స్ తో విజువల్ వండర్ లా అనిపిస్తున్న ఈ టీజర్ ప్రస్తుతం సినీ ప్రియుల్లో అంచనాలను రెట్టింపు చేసింది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.




## మెగాస్టార్‌కి పద్మభూషణ్.. ‘పాదయాత్ర’ సెట్స్‌లో మమ్ముట్టికి ఘన సన్మానం



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టికి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు 40 ఏండ్లుగా సినిమా రంగంలో అతడు అందిస్తున్న సేవలకు గాను ఈ అవార్డును కేంద్రప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ శుభసందర్భంగా ప్రస్తుతం ఆయన నటిస్తున్న ‘పాదయాత్ర’ సినిమా షూటింగ్ సెట్స్‌లో చిత్ర బృందం మమ్ముట్టిని ఘనంగా సన్మానించింది. భారత ప్రభుత్వం 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశంలోనే మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ఆయనకు ప్రకటించడంతో సెట్స్‌లో పండుగ వాతావరణం నెలకొంది. లెజెండరీ దర్శకుడు అడూర్ గోపాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సెట్స్‌లో యూనిట్ సభ్యులందరూ కలిసి మమ్ముట్టిని సత్కరించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. దాదాపు 32 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మమ్ముట్టి మరియు అడూర్ గోపాలకృష్ణన్ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటం, అదే సమయంలో ఈ గౌరవం దక్కడం విశేషం. గతంలో 1998లో పద్మశ్రీ, 2022లో కేరళ ప్రభ పురస్కారాలు అందుకున్న మమ్ముట్టి ఇప్పుడు పద్మభూషణ్ గ్రహీతగా నిలిచారు.

## పెళ్లి చూపులు సమయంలో హార్ట్ ఎటాక్ వచ్చినంత పనైంది.. తరుణ్ భాస్కర్ కామెంట్స్



తెలుగు సినీ పరిశ్రమలో వైవిధ్యమైన సినిమాలతో అలరిస్తున్నవారిలో తరుణ్ భాస్కర్ ఒకరు. తన ప్రత్యేక కథా శైలి, వినూత్న ప్రయత్నాలతో ఆయనను “స్టోరీ మేకర్”గా గుర్తిస్తారు. తాజాగా ఆయన దర్శకత్వంలో రూపొందిన ‘ఓం శాంతి శాంతి శాంతిః’ జనవరి 30న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తరుణ్ భాస్కర్ మీడియాతో తన ప్రయాణాన్ని పంచుకున్నారు. తరుణ్ తన కెరీర్ మొదటి సినిమాగా వచ్చిన ‘పెళ్లి చూపులు’ విజయాన్ని గుర్తు చేసుకుంటూ, “ఆ విజయం నా కోసం ఎక్కువ ఒత్తిడిని తెచ్చింది” అని చెప్పారు. ఆ సమయంలో ఆయనకు ఎదురైన భయాలు, ఆందోళనలు, విజయంతో పాటు వచ్చిన బాధ్యతలన్నీ మామూలు అనుభవం కాదని అన్నారు. సినిమా రిలీజ్ సమయంలో హార్ట్ ఎటాక్ వచ్చినంత పనైందని స్పష్టం చేశాడు. విజయాన్ని సులభంగా స్వీకరించడం, అపజయాన్ని అధిగమించడం నిజమైన విద్య అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సినిమాలో హీరోయిన్ గా ఈషా రెబ్బ నటించగా, యూత్ ఫుల్ ఎలిమెంట్స్, హ్యూమర్, సెంటిమెంట్ అన్నీ తగినంత మేళవించబడ్డాయని తెలిసింది. తరుణ్ తన ప్రత్యేకమైన శైలిలో కథను రాసి, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని నిర్మాతలు తెలిపారు. కేవలం దర్శకుడిగా కాకుండా, నటుడిగా కూడా తన మార్క్ సినిమాలను కొనసాగిస్తూ, ప్రతి సినిమాతో లోకల్ కల్చర్ ను విశేషంగా ప్రతిబింబించాలనుకుంటున్నారని ఆయన చెప్పినారు. తరుణ్ భాస్కర్ ఈ ప్రయాణంలో ఒక బలమైన పాఠాన్ని అందించారు. విజయం వచ్చినా, విఫలం అయినా, దానిని తట్టుకోవడమే నిజమైన గెలుపు. ‘పెళ్లి చూపులు’ నాటి ఆందోళనల నుండి నేడు ‘ఓం శాంతి శాంతి శాంతిః’ వరకు ఆయన నిరంతర కృషి, క్రియేటివిటీ, ధైర్యం యువ దర్శకులకు మార్గదర్శకం. జనవరి 30న విడుదలయ్యే ఈ సినిమా ప్రేక్షకులను ఏ విధంగా ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.

## దుల్కర్ ‘ఆకాశంలో ఒక తార’ నుంచి శృతి హాసన్ ఫస్ట్ లుక్ విడుదల

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా పవన్ సాధినేని దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘ఆకాశంలో ఒక తార’. ఈ చిత్రం నుంచి తాజాగా క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమాలో శృతి హాసన్ ఒక కీలక పాత్రలో నటిస్తుండగా.. ఆమె బర్త్‌డే సందర్భంగా మూవీ నుంచి శృతికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ మరియు లైట్ బాక్స్ మీడియా సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంలో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. ఇప్పటికే విడుదలైన సాత్విక గ్లింప్స్ ఒక పల్లెటూరి అమ్మాయి కలల నేపథ్యంతో ఆకట్టుకోగా, ఇప్పుడు శృతి హాసన్ రాకతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం వేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని 2026 వేసవిలో తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



## రొమాంటిక్ హీరోతో కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్న మృణాల్!



‘సీతారామం, ఫ్యామిలీ స్టార్’ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ సుపరిచితురాలే. అయితే మృణాల్ ఠాకూర్‌కు కోలీవుడ్ నుంచి కబురు వచ్చిందట. శింబు హీరోగా తమిళంలో ‘ఓ మై కడవులే, డ్రాగన్ (తెలుగులో ‘రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ ’గా విడుదలైంది)’ వంటి సక్సెస్‌ఫుల్ సినిమాలకు దర్శకత్వం వహించిన అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఏజీఎస్ ఎంటర్‌టైన్ మెంట్ సంస్థ ఈ సినిమాను నిర్మించనుంది. కాగా ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు మృణాల్ ఠాకూర్‌ను ఎంపిక చేసుకున్నారట చిత్రం యూనిట్. మృణాల్‌కు ఆల్రెడీ మేకర్స్ ఈ సినిమా కథ వినిపించారని, ఆమె ఈ సినిమాలో నటించేందుకు ఆల్మోస్ట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. ఒకవేళ ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ నటించనున్న విషయం అధికారికంగా వెల్లడైతే, మృణాళ్‌కు తమిళ్‌లో ఇదే తొలి చిత్రం అవుతుంది. మరి..ఈ సినిమాతోనే మృణాల్ కోలీవుడ్ ఎంట్రీ జరుగుతుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ. ఇక ప్రస్తుతం అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న సినిమా, అడవి శేష్ హీరోగా చేస్తున్న ‘డెకాయిట్’ చిత్రాలతో మృణాల్ ఠాకూర్ బిజీగా ఉన్నారు. అలాగే ఆమె హిందీలో నటించిన ‘దో దీవానే షెహర్ మే’ చిత్రం ఈ ఫిబ్రవరి 20న థియేటర్స్‌లో రిలీజ్ కానుంది. ఈ చిత్రాలే కాదు..మరికొన్ని హిందీ చిత్రాల్లోనూ ఆమె నటిస్తున్నారు. బాలీవుడ్ సక్సెస్‌ఫుల్ టాప్ హీరోయిన్ ప్రియాంకా లైఫ్ జర్నీ అంటే తనకు ఎంతో ఇష్టమని చెబుతున్నారు మృణాల్ ఠాకూర్. ఈ అంశంపై ఇటీవల ఆమె ఇంటర్వ్యూలో స్పందించారు. “సినీ ఇండస్ట్రీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండ సినిమాల్లోకి వచ్చారు ప్రియాంకా చోప్రా ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని, కష్టపడి గ్లోబల్ రేంజ్ హీరోయిన్ గా రాణిస్తున్నారు. అలాగే ప్రియాంక చోప్రా యువతకు ఇచ్చే సూచనలు, సలహాలు నాకు చాలా ఇష్టం. ఇలా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిన ప్రియాంకా చోప్రా నాకు కూడా స్ఫూర్తి. నా ప్రయాణం, ప్రియాంక చోప్రా ప్రయాణం పూర్తిగా భిన్నమైనవి. కానీ మా ఇద్దరి మధ్యలో ఓ కామన్ పాయింట్ ఉంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,